ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

కుమరం భీం



20

శుక్రవారం 5 జనవరి 2018



పోచమ్మ కాలనీలో అర్ధంతరంగా నిలిచిన ఇంటి నిర్మాణం

- శివారు కాలనీల్లో తిష్ఠవేసిన అసౌకర్యాలు
- కనీస వసతులకు నోచుకోని కాలనీవాసులు
- ఏళ్లు గడుస్తున్నా కానరాని అభివృద్ధి జాడలు
- కష్టాలతో కాలం వెళ్లదీస్తున్న నిరుపేదలు

(ఆసిఫాబాద్)

6లో

శివారులపై శీతకన్ను



ఆసిఫాబాద్ శివారులోని పోచమ్మ కాలనీలో పనిచేయని బోరు



ఆంధ్రజ్యోతి ఫోకస్

జిల్లా కేంద్రాన్ని ఆనుకొని ఉన్న శివారు ప్రాంతాల్లో అభివృద్ధి జాడలు కానరావడం లేదు. గతంలో ఇళ్ల స్థలాల కోసం వేలాది మంది నిరుపేదలు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో కొందరికి జన్కాపూర్‌లోని సబ్‌జైలు వెనుక, మరికొందరికి ఎల్లారం వెళ్లే మార్గంలోని ప్రభుత్వ భూముల్లో రెవెన్యూ ఇళ్ల స్థలాలు కేటాయించారు. చాలా మంది ఇళ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. ఆయా ప్రాంతాల్లో కనీస వసతులు లేకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ స్తంభాలు లేక రాత్రివేళల్లో బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. తాగునీటి సౌకర్యం లేక ప్రజలు అల్లాడుతున్నారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ స్థలం లేకపోవడంతో బోరిగాం శివారులో ప్రైవేటు వ్యక్తుల నుంచి భూమి కొనుగోలు చేసి పేదలకు కేటాయించింది. అయితే మౌలిక వసతుల కల్పన విషయం మాత్రం మరిచిందని పలువురు ఆరోపిస్తున్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- జాయింట్ కలెక్టర్ అశోక్‌కుమార్

(ఆసిఫాబాద్)



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ అశోక్‌కుమార్

3లో

అందని అల్పాహారం..

- పదో తరగతి విద్యార్థులకు తప్పని తిప్పలు
- పస్తులతోనే ప్రత్యేక తరగతులకు హాజరు
- కొన్నిచోట్ల విద్యార్థుల చందాలతోనే నిర్వహణ
- మార్చి 15 నుంచి ప్రారంభంకానున్న పరీక్షలు

(చింతలమానెపల్లి)

3లో



మరుగుదొడ్ల నిర్మాణంలో అలసత్వం వద్దు

- జిల్లా పంచాయతీ అధికారి గంగాధర్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పంచాయతీ అధికారి గంగాధర్‌గౌడ్

(బెజ్జూరు)

6లో

ఉద్యోగ పర్వం
ఆంధ్రజ్యోతి 2
● శుక్రవారం 5 జనవరి 2018
www.andhrajyothy.com



ఆశలన్నీ పీఆర్సీపైనే

పెరిగిన జీవన వ్యయాలకు అనుగుణంగా ఉండాలని ఉద్యోగుల విజ్ఞప్తి

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 31: పదకొండో వేతన సవరణ సంఘం(పీఆర్సీ) కోసం ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు వేయి కళ్లతో ఎదురుచూస్తు న్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పీఆర్సీల నియామకంలో జరిగిన జాప్యం వల్ల తాము తీవ్రంగా నష్టపోయామనీ, ఈ సారి అలా జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

సీఎం కేసీఆర్‌కు విజ్ఞప్తి...

కొత్త పీఆర్సీని త్వరగా వేయాలని కోరుతూ గతేడాది సెప్టెంబర్ 12న టీఎన్జీఓస్ రాష్ట్ర అద్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జేఏసీ నేతలు ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిశారు. ఆ మరుసటి రోజు ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కలిసి వినతిపత్రం సమర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వేసిన పది పీఆర్సీల్లో తమకు జరిగిన నష్టాలను వారి ముందు ఏకరువు పెట్టారు. 11వ పీఆర్సీ 2018 జులై 1 నుంచి అమలయ్యేలా చూడాలని ఇద్దరికీ విజ్ఞప్తి చేశారు. వాస్తవానికి రెండేళ్ల ముందే పీఆర్సీ వేసి, కసరత్తు ప్రారంభిస్తే తప్ప పాత పీఆర్సీ గడువు ముగిసేలోగా కొత్తదానిపై సర్కారుకు ఓ స్పష్టత రాదు. కానీ ప్రభుత్వాలు ఈ విష యంలో రాజకీయాలు చేస్తూ, ఎన్నికలు సమీపించాక పీఆర్సీలను వేస్తుండడంతో తాము నష్టపోతున్నామని ఉద్యోగులు వాపోతున్నారు.

ప్రతిసారీ జాప్యమే...

ఉమ్మడి రాష్ట్రంలో ఇప్పటివరకు ఆయా ప్రభుత్వాలు మొత్తం పది పీఆర్సీలను వేశాయి. 1958లో మొదటి పీఆర్సీకి అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రాహ్మానందరెడ్డి, రెండో పీఆర్సీకి హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ కృష్ణారావు నేతృత్వం వహించారు. మిగిలిన 8 పీఆర్సీలకు రిటైర్డ్ ఐఏఎస్‌లు చైర్మన్‌లుగా వ్యవహరించారు. ఈ కమిషన్లు తమ నివేదికను సమర్పించేందుకు కనిష్టంగా 11 నెలలు, గరిష్ఠంగా రెండు సంవత్సరాల 8 నెలలు పట్టింది. 1958 నుంచి 2015 వరకు పరిగణలోకి తీసుకుంటే జరిగిన జాప్యం ఒక పీఆర్సీ కాలానికి(ఐదేళ్లు) సమానమవుతున్నదని ఉద్యోగులు చెబుతున్నారు.

భారీ కసరత్తు...

ఐదేళ్లకు ఒకసారి పీఆర్సీ ప్రకటించడం ఆనవాయితీగా వస్తున్నది. దీనిపై ప్రకటన చేయగానే వేతన సవరణ సంఘం ఏర్పాటవుతుంది. దీనికి నేతృత్వం వహించేవారినీ, సభ్యులనూ, పర్యవేక్షకులను ప్రభుత్వం నియమిస్తుంది. ఈ కమిటీ భారీ కసరత్తు చేశాకే సర్కారుకు నివేదిక సమర్పిస్తుంది. ఈ క్రమంలో కమిటీ రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తుంది. వందలాది ఉద్యోగ సంఘాలతో బేటీ అవుతుంది. సమస్యలను ఆలకించి ప్రతిపాదలను స్వీకరిస్తుంది. తుది దశలో వీటన్నింటి ని కూలంకుశంగా పరిశీలిస్తుంది. అంతిమంగా సిఫార్సుకు అర్హమైన అంశాలను ఎంపిక చేస్తుంది. ఆర్థిక నిపుణులతో చర్చించాకే డీఏ, ఫిట్‌మెంట్‌పై ఒక నిర్ణయానికి వస్తుంది. చివరగా ఈ అంశాలన్నింటినీ పీఆర్సీ తుది నివేదికలో పొందుపరుస్తుంది. తుది నిర్ణయం మాత్రం ప్రభుత్వం చేతిలో ఉంటుంది.

గత సిఫార్సులు బుట్టదాఖలు...

గత పీఆర్సీలు తమకు తగిన న్యాయం చేయలేకపోయాయని ఉద్యోగ సంఘాలు విమర్శిస్తున్నాయి. ఆయా పీఆర్సీలు చేసిన సిఫార్సుల ప్రకారం తమకు ఆర్థిక ప్రయోజనాలు దక్కలేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న పదో పీఆర్సీ ప్రకారం బకాయిల చెల్లింపుల్లో ఉద్యోగులకు నష్టం జరిగిందంటున్నారు.

పదో పీఆర్సీ ఏం చెప్పిందంటే...

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2000, 2001 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర రెవెన్యూ ఆదాయంలో ఉద్యోగుల వేతనాల వాటా 76.13 శాతంగా ఉన్నది. 2013-14 సంవత్సరంలో ఇది 57.54 శాతానికి పడిపోయింది. ఇదే ఏడాది రాష్ట్ర రెవెన్యూ వ్యయంలో ఈ వాటా 46.13 శాతం నుంచి 35.55శాతానికి తగ్గింది. ఇక కేంద్ర ప్రభుత్వం అయితే 1997-98లో మొత్తం వ్యయంలో జీతాలు, పెన్షన్‌ల వాటా 14.35 శాతం. ఇది 2012-13 సంవత్సరానికి 9 శాతానికి తగ్గిపోయింది. అంటే ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్‌ల బడ్జెట్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘననీయంగా తగ్గించుకుంటూ వస్తున్నాయి. ఇందులో భాగంగానే 2004 నుం చి సీపీఎస్ విధానాన్ని అమలుచేస్తున్నాయి. పలు శాఖల్లో రెగ్యూలర్ ఉద్యోగుల నియామకాలకు బదులు కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానంలో నియమించుకుంటున్నాయి.

● నిత్యవసరాల ధరలకు అనుగుణంగా వేతన స్కేల్ ఉండాలి..



నిత్యవసర ధరలు మండిపోతున్నాయి. ఇంధన ధరలు చుక్కలు తాకుతున్నాయి. పెరిగిన కాలు ్యం. మారిన ఆహారపు అలవాట్ల పుణ్యమా అని ఆరోగ్య ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. పండగలు వచ్చాయంటే జేబులు ఖాళీ అవుతున్నా యి. ఈ ధరలకు అనుగుణంగానే ప్రభుత్వం వెంటనే 11పీఆర్సీని ప్రకటించాలి.

-ప్రభాకర్, మెడికల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు

● పీఆర్సీ అమలులో జాప్యం వద్దు..



పీఆర్సీ అమలులో జాప్యం వద్దు. కమిషన్‌ను త్వరలోనే నియమించి ఉద్యోగులకు న్యాయం చేయాలి. గత పది పీఆర్సీలను గమనిస్తే 1978లో 20 నెలలు, 2010లో 17 నెలలు, 2015లో 15 నెలలు తీసుకున్నాయి. దీంతో ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతు న్నది. ప్రభుత్వం ఈసారి త్వరగా పీఆర్సీని నియమించాలి.

- జీ మనోహర్, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి

సీసీఎల్స్, ఆర్జిత సెలవుల

మంజూరు..నిబంధనలు..

(ఆంధ్రజ్యోతి, మంచిర్యాల)

నేషనల్ పాపులేషన్ రిజిస్టర్(ఎన్‌పీఆర్) సర్వే విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయులకు తొమ్మిదేసి రోజులు సీసీఎల్స్ మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సకల జనుల సమ్మె(ఎస్‌జేఎస్)లో పాల్గొని, అనంతరం ప్రభుత్వం నిర్దేశించిన 16 సెలవు రోజుల్లో పాఠశాలకు హాజరైన ఉపాధ్యాయులకు 16 రోజుల చొప్పున నగదు చేసుకోవడానికి వీలు లేని ఆర్జిత సెలవుల (ఈఎల్స్) మంజూరుకు ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోల అవగాహన కోసం ఎన్‌పీఆర్ సీసీఎల్స్, ఎస్‌జేఎస్ ఇఎల్స్ మంజూరు, వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవీ..

- ఎన్‌పీఆర్ సర్వే చేసిన ప్రతి టీచర్‌కు తొమ్మిది రోజుల చొప్పున సీసీఎల్స్ నిల్వ చేయాలి. ఒక విడతకు గరిష్ఠం గా ఏడు సీసీఎల్స్ వ మాత్ర వేం నిల్వ చేయాలనే నిబంధన ఇక్కడ వర్తించదు. నిల్వ చేయాల్సిన రోజుల సంఖ్యను నిర్దేశి స్తూ జారీ అయిన ఉత్తర్వుల మేరకు అర్హత ఉన్న టీచర్లందరికి తొమ్మిదిరోజుల చొప్పున సీసీఎల్స్ నిల్వ చేయాల్సిందే.
- పది రోజులకు మించకుండా సాధారణ సీఎల్స్, ప్రత్యేక సీఎల్‌లతో కలిసి సీసీఎల్స్ పెట్టుకోవచ్చు. ఒకేరోజు ఉదయంపూట సీఎల్, మధ్యాహ్నం పూట సీసీఎల్ మంజూరు చేయవచ్చు. ఆకస్మికేతర సెలవు(ఓసీఎల్)తో కలిసి సీసీఎల్ మంజూరు చేయకూడదు.
- సీసీఎల్ మంజూరుకు ముందు... తర్వాత... మధ్యలో ఉన్న మొత్తం సెలవు రోజులు మినహాయించి, కేవలం నికర పనిదినాలకే సీసీఎల్ మంజూరు చేయాలి. వ్యవధి పది రోజులు మించకూడదు.
- నిల్వ చేసిన రోజు నుంచి ఆర్నెళ్లలోగా సీసీఎల్స్ వాడుకోవాలి. లేకుంటే మురిగిపోతాయి.
- ఒక క్యాలెండర్ సంవత్సరంలో పది రోజులకు మించి సీసీఎల్స్ మంజూరు చేయరాదు. సీసీఎల్ సగం రోజుకు కూడా మంజూరు చేయవచ్చు.
- కార్యాలయంలో సబార్డినేట్‌గా ఉండే గెజిటెడ్ అధికారులు కూడా మిగతా ఉద్యోగుల్లాగే సీసీఎల్స్ పొందవచ్చు. కానీ కార్యాలయంలో స్వతంత్రులుగా ఉండే హైస్కూల్ హెడ్‌మాస్టర్, ఎంఈవోలు, డీఈ వో, ఆపై స్థాయి అధికారుల అనుమతితో సెలవు రోజుల్లో పనిచేసినప్పుడు మాత్రమే సీసీఎల్స్‌కు అర్హులవుతారు.
- సెలవుల్లో శిక్షణ పొందే ఉపాధ్యాయులకు జారీ చేసే అటెండెన్స్ సర్టిఫికెట్లలో సీసీఎల్స్ పొందడానికి అర్హులని పేర్కొన్న పక్షంలోనే సీసీఎల్స్‌కు అర్హులవుతారు.
- సీఎల్స్, సీసీఎల్స్‌తోకలిపి ఎస్‌జేఎస్ ఈఎల్స్ పెట్టుకోరాదు. ఆకస్మికేతర సెలవు(ఓసీఎల్)తో కలిపి పెట్టుకోవచ్చు.
- ఈఎల్స్ సగం రోజుకు మంజూరు చేయవద్దు. గరిష్ఠంగా ఎన్ని రోజులైనా మంజూరు చేయవచ్చు. ఈఎల్స్ మంజూరుకు ముందున్న సెలవులను ప్రిఫిక్స్‌చేసి, తర్వాత ఉన్న సెలవులను సఫిక్స్ చేయాలి. ప్రిఫిక్స్, సఫిక్స్ చేసిన రోజులను మినహాయించి మిగతా రోజులకు మాత్రమే ఈఎల్స్ మం జూరు చేయాలి.
- శనివారం నుంచి సోమ వారం వరకు మూడు రోజులు సెలవు పెట్టిన సందర్భాల్లో కొంతమంది అధికారులు మధ్యలో ఉన్న ఆదివారాన్ని మినహాయించి, మి గతా రెండు రోజులకు మాత్రమే ఈఎల్స్ మంజూరు చేస్తున్నారు. ఇది నిబంధనలకు పూర్తి విరుద్ధం. మధ్యలో ఉన్న సెలవు రోజులకు ఈఎల్స్ మంజూరు చేయాల్సిందే.



అందని అల్పాహారం

» పదోతరగతి విద్యార్థులకు తప్పని తిప్పలు » పట్టించుకోని అధికారులు



చింతలమానెపల్లిలో మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు

చింతలమానెపల్లి, జనవరి4 : పదోతరగతి విద్యార్థులు పస్తులతోనే ప్రత్యేక తరగతులను వినాల్సిన దుస్థితి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్నది. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో పాఠశాలల్లో విద్యార్థులకు వంద రోజుల పాటు ప్రత్యేక తరగతులను నిర్వహించాలని ప్రభుత్వం ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసింది. గతంలో కంటే మెరుగైన ఫలితాలను సాధించాలని ఉపాధ్యాయులకు ఉన్నతాధికారులు సూచించారు. ఈ మేరకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లాలని ఆదేశించారు. దీంతో పదోతరగతి విద్యారులు ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 5.45 గంటల వరకు పాఠశాలల్లోనే ఉండాల్సి వస్తున్నది. ఆ విద్యార్థులకు అల్పాహారం అందించాల్సి ఉంటుంది. కాగా ఆ దిశగా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టడం లేదు. దీంతో విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారు. చదువుపై శ్రద్ధ పెట్టలేక పోతున్నారు.

కుమరం భీం ఆసిఫాబాద్ జిలాలో 143 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఇందులో సుమారు అయిదు వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. 4,983 మంది పదోతరగతి విద్యార్థులు ఉన్నారు. వారికి వార్షిక పరీక్షలు సమీపిస్తుండడంతో ఆయా పాఠశాలల్లో ఉదయం, సాయంత్రం రెండు గంటల పాటు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రత్యేక తరగతులు ఉదయం 8.30 నుంచి 9.30 గంటల వరకు సాయంత్రం 4.45 నుంచి 5.45 గంటల వరకు విద్యార్థులు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో కొనసాగుతున్నాయి. ఈ మేరకు ఉదయం ఒకసారి, సాయంత్రం మరోసారి అల్పాహారం అందిచాల్సి ఉంది. కాగా అధికారులు ఈ విషయం పై పట్టింపు లేనట్లుగా వ్యవహరిస్తుండడంతో విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారు. దీంతో చదువుపై దృష్టి సారించలేక పోతు న్నారు ప్రభుత్వ పాఠశాలల్లో పేద, బడుగు, బలహీన, మధ్య తరగతికి చెందిన విద్యార్థులే అధికంగా చదువుతుంటారు. వారి తల్లిదండ్రులు కూలీ పనులు చేసుకుంటూ పొట్ట పోసుకుంటున్న వారే ఎక్కువగా ఉంటారు. పిల్లలకు అల్పాహారం అందించే పరిస్థితులో ఆ కుటుంబాలు లేవు. అధికారులు పట్టించుకోకపోవడంతో వారు ఇక్కట్లు పడుతున్నారు. కాగా విద్యార్థులు చందాలు వేసుకొని అల్పాహారం తీసుకుంటున్నారు. మరికొన్ని పాఠశాలల్లో ఎలాంటి ఏర్పాట్లు లేక విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి అల్పాహారం అందించాలని విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పస్తులతోనే చదువుకుంటున్నాం..

- ఎ.సోని, పదోతరగతి విద్యార్థిని



ప్రత్యేక తరగతుల కోసం ఉదయం పాఠశాలకు వచ్చి, సాయంత్రం వరకు ఉంటున్నాం. ఒక్కో సారి పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. మధ్యాహ్న భోజనం మాత్రమే అందిస్తున్నారు. ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని అలాహారం అందించాలి. అకలిగా ఉండడంతో చదువుపై దృష్టి నిలుప లేకపోతున్నం.

ప్రభుత్వం నిధులు కేటాయించ లేదు..

- సోమయ్య, ఎంఈఓ చింతలమానెపల్లి



పదోతరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేసేందుకు ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు మంజూరు కాలేదు. ప్రత్యేక తరగతులు నిర్వ హిస్తున్న విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు స్పందించి విద్యార్థులకు అల్పాహారం అందజేస్తే బాగుటుంది. విద్యార్థులకు తమ వంతుగా సహాయం అందసేందుకు కృషి చేస్తాం.

ఎక్సైజ్ ఎస్ఐకి ఉత్తమ అవార్డు

ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 4: ఆసిఫాబాద్ ఎక్సైజ్ ఎస్సై సుందల్‌సింగ్‌కు ఉత్త మ ఆవార్డును గురువారం ఈడీ అకున్ సబర్వాల్ నుంచి అందుకున్నారు. మండలంలో గుడుంబాను నియంత్రించినందుకు ఈ ఆవార్డును అందజేశారు.

'కందుల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి'

ఆసిఫాబాద్, జనవరి 4: రైతులు కందుల కొనుఓలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అశోక్‌కుమార్ సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కందుల కొనుగోలు కేంద్రాలను ఆసిఫాబాద్, జైనూర్, కాగజ్‌నగర్, సిర్పూర్(యూ)లలో ఏర్పాటు చేశామని చెప్పారు. గతంలో మూడు కేంద్రాలు ఉండగా అదనంగా కాగజ్‌నగర్‌లో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కందుల మద్దతు ధర క్వింటాలుకు రూ.5,450లుగా నిర్ణయించామని చెప్పారు. రైతులు మంచి మద్దతు ధర ఉన్నందున సద్వినియోగం చేసుకోవాలన్నారు. కందుల తీసుకొచ్చే ముందు నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. పంటను తేమ లేకుండా ఆరబెట్టి, చెత్తాచెదారం మట్టి బెడ్డలు లేకుండా శుభ్ర పర్చుకుని రావాలన్నారు. ఈ మేరకు రైతులు నాణ్యమైన కందులను కొనుగోలు కేంద్రానికి తీసుకు రావాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చేటప్పుడు అన్నదాతలు తమ ఆధార్ కార్డు, ఏఈఓలు, ఎంఏఓ ధ్రువీకరణ పత్రాలను, బ్యాంకు ఖాతా నంబర్, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ నంబర్లతో కూడిన జిరాక్స్ కాపీలను, సెల్ నంబర్, పట్టాదారు పాసు పుస్తకం తమ వంట తీసుకు రావాలన్నారు. కందుల విక్రయం తరువాత నేరుగా రైతుల ఖాతాలలోనే డబ్బులు జమ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కొనుగోలు కేంద్రాలు ఈ నెల 17, 18 తేదీల్లో ప్రారంభించనున్నట్లు జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. కాగజ్‌నగర్, సిర్పూర్(యూ)లలో మార్క్‌ఫెడ్, ఆసిఫాబాద్, జైనూర్‌లలో కో ఆపరేటీవ్‌ల ద్వారా కొనుగోళ్లను చేపట్టనున్నట్లు తెలిపారు. రైతులు దీన్ని గమనించాలని ఆయన సూచించారు. సమావేశంలో మార్క్‌ఫెడ్ డీఎం గౌరి నాగేశ్వర్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ గోపాల్, జిల్లా సహకార సంస్థ అధికారి మద్దిలేటి, డీసీఓ రబ్బానీ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి

» మాజీ మండలాధ్యక్షుడు ఆత్రం భగవంతరావు

సిర్పూర్(యూ), జనవరి 4: ఆదివాసీలు తమ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని మాజీ మండలాధ్యక్షుడు ఆత్రం భగవంతరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో అయిదు రోజులుగా జరుగుతున్న సిర్పూర్‌కార్ ఆత్రం వంశీయుల పెర్సాపేన్ ఉత్సవాలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్మాతిక మార్గ ద్వారా సుఖసంతోషాలు పొందగలుగతామన్నారు. దైవచింతనంతో ప్రతి ఒక్కరికీ మనశ్శాంతి కలుగుతుందన్నారు. పెర్సాపేన్ ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఘనంగా జరుపుకోవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. సిర్పూర్‌కార్ ఆత్రం వంశీయుల ఆలయ అభివృద్ధికి అందరూ పాటు పడాల్సిన అవసరం ఉందన్నారు. విరాళాలు సేకరించి మండపం నిర్మించడం అభినందనీయమని చెప్పారు. సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా పాటుపడాలని ఆయన సూచించారు. భవిష్యత్ తరాల వారు సైతం మన సంప్రదాయాలను కాపాడుకునేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు మహారాష్ట్రలోని సిర్పూర్‌కార్ ఆత్రం వంశీయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్రం లింబారావు, ఆత్రం జైతు, మహాదేవ్, ఆత్రం జల్లు, నాగోరావు, శ్రీరావు, బొజ్జిరావు, బలవంతరావు తదితరులు పాల్గొన్నారు.

[redacted] బిట్స్

అల్బమ్ చిత్రీకరించడం అభినందనీయం

ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 4: ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలపై పాటల అల్బమ్ చిత్రీకరించడం అభినందనీయమని ఎమ్మెల్సీ పురాణం సతీష్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. గురువారం ప్రొడక్షన్ నంబర్-1 బ్యానర్‌పై నిర్మిస్తున్న గోండి అల్బమ్ పాటల చిత్రీకరణ కార్యక్రమాన్ని వారు క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివాసీల సం స్కృతి, సంప్రదాయలపై పాటల అల్బమ్‌ను చిత్రీకరించడం గొప్పవిషయమని చెప్పారు. అల్బమ్ డైరెక్టర్ మెస్రం గణేష్, కో డైరెక్టర్ మడావి గుణవంత్ రావు మాట్లాడుతూ అల్బమ్‌లో ఆరు పాటలున్నాయన్నారు. ప్రస్తుతం రెండు పాటలు పూర్త య్యాయని తెలిపారు. మిగితా పాటలను త్వరలోనే పూర్తి చేసి కేస్లాపూర్ దర్బార్‌లో విడుదల చేయనున్న ట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కెమెరామన్ మడావి ధర్మరావు, రచయిత నరేష్, గానం దుర్వ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

భీమా- కోరెగావ్ ఘటనను ఖండిస్తున్నాం

ఆసిఫాబాద్ రూరల్, జనవరి 4: మహారాష్ట్రలోని భీమా- కోరెగావ్‌లో దళితులపై దాడిని ఖండిస్తున్నామని సెంట్రల్ కమిటీ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహుల్కర్, జిల్లా ఉపాధక్షుడు ఆత్మరాంలు అన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ భీమాకోరేగాంలో పిష్వాలపై మహార్ సైన్యం విజయం సాధించి 200 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా విజయదినోత్సనాన్ని జరుపడానికి వెళ్ళి వారిపై అగ్రవర్ణాల వారు దాడులు చేయడం సరికాదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మహారాష్ట్ర సర్కార్ చర్యలు తీసుకోవడంలో విఫలమైందన్నారు. దీన్ని తా ము ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో శ్యాంరావు దుర్గె, పుల్లయ్య కాంబ్లె, రాహుల్ దుర్గె, బాపురావు, విలాస్ కోబ్రగడె, శంకర్ మనుహర్ దుర్గె పాల్గొన్నా రు. అలాగే టీఎస్ మాల మహానాడు సంఘం నాయకులు ఘటనను ఖండిస్తున్నామని తెలిపారు. దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చాపిడి సురేష్, దుర్గం రాజు, బండు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు న్యాయం చేయాలని వినతి

కాగజ్‌నగర్, జనవరి 4: ఎస్టీ జాబితాలో ఉన్న గిరిజనులందరికీ న్యాయం చేయాలని కోరుతూ మాజీ జడ్పీ చైర్మన్ సిడాం గణపతి ఆధ్వర్యంలో గిరిజన సంఘాల నాయకులు బుధవారం తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీజడ్పీ చైర్మన్ సిడాం గణపతి మాట్లాడుతూ ఎస్టీ జాబితాలో లంబాడీలను తొలగించాలని రాష్ట్ర గిరిజన సంఘం ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాంమోహన్‌రావు మాట్లాడుతూ ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు వివరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు మడావిధర్మయ్య, శ్రీనివాస్, నాందేవ్, మధునయ్య,రాజేశ్వర్, లక్ష్మణ్, సోమయ్య, ధర్మరావు, లక్ష్మణ్ గణపతి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వాహనాల తనిఖీ

చింతలమానెపల్లి, జనవరి 4: మండలంలోని బాలాజీఅనుకోడ, చింతలమానెపల్లి గ్రామాల సరిహద్దుల్లో గురువారం ఎస్సై రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు వాహన నియమాలను పాటించాలని, వాహన ధ్రువ పత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు. లేకుంటే చట్టరిత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

కాగజ్‌నగర్ ఎంపీడీవోగా సుశీల్‌రెడ్డి

కాగజ్‌నగర్ రూరల్, జనవరి 4: కాగజ్‌నగర్ మండల అభివృద్ధి అధికారిగా వి.సుశీల్‌రెడ్డి బాధ్యతలను స్వీకరించారు. గతంలో అదనపు బాధ్యతల ద్వారా ఎంపీడీఓ దహెగాం రెగ్యులర్ ఎంపీడీఓ కుటుంబరావు ఉండగా బుధవారం ఆయన నుంచి సుశీల్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. టీఎస్‌పీఎస్ ద్వారా గ్రూప్-1గా ఎంపికైన సుశీల్‌రెడ్డిని కాగజ్‌నగర్ ఎంపీడీఓగా నియమిస్తున్నట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జడ్పీ ఈసీఓ ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

బావండ్లపల్లి కనకయ్య సేవలు మరువలేనివి..!



నివాళులర్పిస్తున్న నాయకులు

కాగజ్‌నగర్ టౌన్, జనవరి 4 : సీపీఐ(ఎంఎల్) జిల్లా నాయకులు, రైతు కూలీసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బావండ్లపల్లి కనకయ్య సేవలు మరువలేనివని పలువురు నాయకులు కొనియాడారు. బుధవారం 24వ వర్ధంతి వేడుకలను కాగజ్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సీపీఐ ఎంఎల్ జిల్లా నాయకుడు, రైతుకూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఈ ప్రాంతంలో ఎనలేని సేవలు చేసినట్టు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టు రాష్ట్ర నాయకులు చాంద్‌పాషా, ఎఐటీయూసీ నాయకులు అంబాల ఓదేలు, శివాజీ, 1969 ఉద్యమ పోరంనాయకులు బామండ్లపల్లి నర్సయ్య, నాయకులు పోచన్న, తెలంగాణ విద్యావంతులవేదిక జిల్లా ప్రధానకార్యదర్శి బావండ్ల వేణు,తదితరులు పాల్గొన్నారు.

లంబాడీలకు ఎజెన్సీ సర్టిఫికెట్లు ఇవ్వొద్దు

సిర్పూర్(టి), జనవరి 4: సిర్పూర్(టి) మండలంలోని లంబాడాలకు ఎజెన్సీ సర్టిఫికేట్ ఇవ్వరాదని కోరుతూ గురువారం ఆదివాసీ తుడుందెబ్బ నాయకులు తహసీల్దార్ యుగేందర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా 42 పేజీలతో వివరాలతో కూడిన పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ ఆదివాసీ రాష్ట్ర కార్యదర్శి చంద్రమోహన్, గంట గోపాల్, సత్తయ్య, హన్మంతు, భిక్షపతి పాల్గొన్నారు.

ఎస్పీఎంలో కార్మికుల శ్రమదానం

▸▸ పరిశీలించిన ఎమ్మెల్యే కోనప్ప ▸▸ కార్మికులకు అల్పాహారం, అన్నదానం

కాగజ్‌నగర్, జనవరి 4 : పట్టణంలోని ఎస్పీఎం పేపర్ మిల్లులోని అన్నీ డిపార్టుమెంట్లలో కార్మికులు చేస్తున్న శ్రమదానం పనులను ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రమదానంలో తీసుకోవాల్సిన పలు సూచనలు, సలహాలను ఆయన సూచించారు. చెత్త కాల్చకుండా దగ్గరికి చేరిస్తే ట్రాక్టర్ల ద్వారా బయటికి పంపించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కోనప్ప మాట్లాడుతూ మిల్లు విషయంలో కొంత మంది రాజకీయా చేస్తున్నారన్నారు. కేవలం తప్పుడు ప్రచారం చేసి కార్మికులను తప్పుతోవ పట్టే విధంగా చేయటం దారుణమన్నారు. మిల్లు మొత్తం అపరిశుభ్రంగా ఉందన్నారు. మిల్లుకు వివిధ బడాపారిశ్రామిక వేత్తలు రానున్న నేపథ్యంలో మిల్లు శుభ్రరంగా కన్పించేందుకు శ్రమదానం చేయాలని పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఇందుకు కార్మికులు రాజకీయాలకు అతీతంగా పాల్గొనటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇంత చక్కటి కార్యక్రమాని కూడా కొంత మంది నాయకులు తప్పుడు తోవ పట్టించేట్టు చేయటం దారుణమన్నారు. మీడియాలో కూడా కథనాలు రాష్ట్ర స్థాయిలో వస్తున్నాయన్నారు. ఇందులో ఎలాంటి కుట్ర లేదన్నారు. దీనికి పైపెచ్చు శాసనసభ ఎల క్షన్లు కూడా లేవన్నారు. కార్మికుల కోసం తాను పని చేస్తున్నానన్నారు. దీన్ని కూడా రాజకీయం చేస్తున్నారంటే ఇంత కంటే దారుణం ఏమీ ఉండదన్నారు.

● కార్మికులకు అన్నదానం...:

ఉదయం నుంచి వివిధ డిపార్టుమెంటుల్లో ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రం చేసిన కార్మికులందరికి ఎమ్మె ల్యే కోనేరు కోనప్ప అల్పాహారం కింద అరటి పండ్లను ఉచి తంగా పంపిణీ చేశారు. అలాగే మధ్యాహ్నం కార్మికులందరికి ఉచితం భోజన వసతి కల్పించారు. మరో వారం లోపు మిల్లును చూసేందుకు బడా పారిశ్రామిక వేత్తలు రానున్నట్టు, ఈ నెలఖారుల్లా తుది ప్రక్రియ జరుగుతుందని ఎమ్మెల్యే కార్మికులుకు వివరించారు. అలాగే శ్రమదానంలో పాల్గొన్న కార్మికులందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు కౌన్సిలర్ విజయ్ యాదవ్, దినేష్, రాజేశ్వర్, జాకీర్ షరీఫ్, సుభాన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



ఎస్పీఎంలో శ్రమదానాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



కార్మికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనప్ప

మెరుగైన ఫలితాల కోసం కృషి చేయాలి

▸▸ డీటీడీఓ కృష్ణానాయక్

బెజ్జూరు, జనవరి 4: ఆశ్రమ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీటీడీవో కృష్ణానాయక్ అన్నారు. గురువారం మండలంలోని సలుగుపల్లి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థుల బోధనపై అడిగి తెలుసుకున్నారు. వంద శాతం ఫలితాలు సాధించేలా విద్యార్థులు కృషి చేయాలన్నారు. ఇందు కోసం ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు చదవడం కన్న ఎక్కువగా రాయిస్తే జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించని ప్రధానోపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే మెనూ పాటించాలన్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన వంద రోజుల ప్రణాళికను రోజు వారీగా నిర్వహించి మెరుగైన విద్యాబోధన చేయాలన్నారు. విద్యార్థులు కూడా బాగా చదవి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయుడు గోపినాయక్ ఉన్నారు.



బెజ్జూరులో రికార్డులను పరిశీలిస్తున్న డీటీడీవో కృష్ణానాయక్

● చింతలమానెపల్లిలో...

చింతలమానెపల్లి : విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని డీటీడీవో కృష్ణానాయక్ పేర్కొన్నారు. మండలంలోని కేతిని, బాబాపూర్ గిరిజన పాఠశాలలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు చేశారు. పదో తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో వంద రోజుల ప్రణాళికను పాటిస్తూ ప్రత్యేక తరగతులు నిర్వహించాలని వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలన్నారు. అనంతరం పాఠశాల ఆవరణ, మంచినీటి ప్లాంట్లు, వంట గది తదితరాలను పరిశీలించారు. ఆయన వెంట ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కన్నయ్య, రాధాకిషన్, తదితరులు ఉన్నారు.

ఇంటర్వ్యూ



మెరుగైన ఫలితాల కోసం కృషి

ఎంఈవో రమేష్‌బాబు, బెజ్జూరు

ఆంధ్రజ్యోతి : పదో తరగతిలో మెరుగైన ఫలితాలకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎంఈఓ : పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాల సాధన కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ఇందు కోసం పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు కొనసాగించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించాం.

ఆంధ్రజ్యోతి : సిబ్బంది కొరతతో ఫలితాలపై ప్రభావం ఏర్పడుతుందా?

ఎంఈఓ : పాఠశాలల్లో పూర్తి స్థాయిలో సిబ్బంది లేక పోవడంతో ఆయా పాఠశాలల్లో విద్యావాలంటీర్ల నియామకం చేపట్టి మెరుగైన విద్యాబోధన కొనసాగిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : సమయ పాలనపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎంఈఓ : ఉపాధ్యాయులు సమయ పాలన పాటించేలా ప్రతి నెల సమావేశంలో ఉపాధ్యాయులకు సూచనలు అందజేస్తున్నాం. సమయ పాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటాం.

- బెజ్జూరు

లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఆదివాసీ నాయకులు

బెజ్జూరు, జనవరి 4: లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కోరుతూ గురువారం ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో తహసీల్దార్ రఘునాథ్‌రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకు పోరాడుతామన్నారు. ఆదివాసీ మహిళల పట్ల సోషల్ మీడియాలో అసభ్య పోస్టు చేసిన లంబాడీలపై కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆదివాసీ గ్రామాల్లోని పాఠశాలల్లో పని చేస్తున్న లంబాడా ఉపాధ్యాయులను పంపించాలన్నారు. 2005 అటవీ చట్టం ప్రకారం లంబాడీలకు ఇచ్చిన అటవీ హక్కు పత్రాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ నాయకులు కోర్తె శంకర్, సిడాం సకారాం, ఓం ప్రకాష్, సర్పంచ్‌లు సుగుణ, శ్రీనివాస్, ఎంపీటీసీ పుష్పలత, నాయకులు తిరుపతి, శంకర్, రాజారాం, శంకర్, నారాయణ, శంకర్, ఉపాధ్యాయ సంఘం నాయకులు కిష్టయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన రాష్ట్ర పరిశీలకుడు

వాంకిడి, జనవరి 4: మండలంలోని ఖమన ప్రాథమికోన్నత పాఠశాలను రాష్ట్ర పరిశీలకులు సతీష్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యాబోధనతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. ఈసందర్భంగా తరగతుల వారీగా విద్యార్థుల ప్రగతినివేదికలను పరిశీలించారు. ఆయన వెంట జిల్లా నోడల్ అధికారి ఎంఏ జబ్బార్ తదితరులు ఉన్నారు.



రికార్డులు తనిఖీ చేస్తున్న రాష్ట్ర పరిశీలకుడు

విద్యార్థులు క్రీడలపై దృష్టి సారించాలి : ఎంఈఓ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ శంకర్

ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 4: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని మండల విద్యాధికారి నాంపల్లి శంకర్ అన్నారు. గురువారం శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. మానసికోల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమన్నారు. చేయాలనే తపన ఉండాలే కానీ ఎదైనా సాధించవచ్చాన్నారు. అనంతరం పాఠశాల ప్రధానాచార్యులు గుండేటి కోటేశ్వర్ మాట్లాడుతూ ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, కెరమెరి మండలాలకు చెందిన విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, లాంగ్ జంప్, హైజంప్, షాట్‌పూట్ తదితర పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో గెలుపొందిన వారు ఈ నెల 6, 7న ఆదిలాబాద్‌లో నిర్వహించే విభాగ్‌స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు ఆయన పెర్కొన్నారు. అనంతరం క్రీడా పోటిలను ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి అక్కు విజయ్‌కుమార్, అబ్దుల్ కలాం పాఠశాల కరస్పాండెంట్ అబ్దుల్ ఫయాజ్, పూర్వ విద్యార్థుల సంఘం జిల్లా ఆధ్య క్ష, కార్యదర్శులు తాటిపెల్లి కృపాల్, మల్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



హాజరైన విద్యార్థులు

సంక్షిప్త వార్తలు

పత్తి కర్రలను కాల్చి వేయాలి

కెరమెరి, జనవరి 4: పత్తి తీసిన వెంటనే కర్రలను కాల్చి వేయాలని ఏఈఓలు రవీందర్, వెంకటేష్ సూచించారు. వారం రోజులుగా వారు మండలంలోని మోడి, మెట్టపిప్పిరి, దేవాపూర్, కరంజీవాడ, పరందోళి తదితర గ్రామాల్లో రైతులకు పత్తిలో గులాబీ పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండకాలంలో లోతు దుక్కులు దున్నడం ద్వారా పురుగును సమర్థవంతంగా నాశనం చేయవచ్చన్నారు. గులాబీ పురుగు ఆశించిన పత్తిని జిన్నింగ్ చేయగా వచ్చిన విత్తనాలను నిలువ చేయకుండా వాటిని కాల్చి వేయాలన్నారు. తరువాత పంట కాలంలో దీని ఉధృతి ఎక్కువ కాకుండా కాపాడుతుందన్నారు. బీటి పత్తి వేసేప్పుడు చుట్టు అయిదు వరుసలలో నాన్ బీటీ విత్తనాలను విత్తుకోవాలన్నారు. దీని ద్వారా గులాబీ పురుగును అరికట్టవచ్చని రైతులకు అవగాహన కల్పించారు.

విద్యార్థులకు స్వెటర్ల పంపిణీ



స్వెటర్లు పంపిణీ చేస్తున్న ఎంఈఓ

రెబ్బెన, జనవరి 4: మండలంలోని తుంగెడ పంచాయతీ పరిధిలోని ధర్మారం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గురువారం తాండూర్ మండలానికి చెందిన ఎం.వసుందర్(కానిస్టేబుల్) స్వెటర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వెంకటేశ్వరస్వామి మాట్లాడుతూ సేవా కార్యక్రమాలకు ఉద్యోగులు ముందుకు అభినందనీయమన్నారు. వసుందర్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 33 మంది విద్యార్థులకు స్వెటర్లు అందజేయడం గొప్ప విషయమని కొనియాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రజిత, ఎస్ఎంసీ చైర్మన్ వెంకటేష్, ఉపాధ్యాయులు సంగీత, సీఆర్పీలు దేవేందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

తపస్ క్యాలెండర్ల ఆవిష్కరణ

ఆసిఫాబాద్, జనవరి 4: టీపీఎస్ (తపస్) క్యాలెండర్‌ను గురువారం ఎమెమ్మెల్యే కోవ లక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్‌కె ప్రసాద్, ప్రబోద్‌కుమార్, గోవంత్‌రెడ్డి, అరుణ, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

రెబ్బెన, జనవరి 4: పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ బాబురావు సూచించారు. గురువారం మండలంలోని గోలేటిలో పశువైద్యాధికారి సాగర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మురళీబాయితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

కెరమెరిలో...

కెరమెరి : మండలంలోని సాంగ్వీ గ్రామంలో 200 ఆవులు, ఎద్దులు, గేదెలకు గాలికుంటు వ్యాధి టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి విశ్వజిత్ తెలిపారు. వైద్య శిబిరంలో సర్పంచ్ లింబారావు, పశువైద్య సిబ్బంది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

'మందకృష్ణను విడుదల చేయాలి'

ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 4: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పౌన్నాల నారాయణ డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శాంతి యుతంగా ఆందోళన చేస్తున్న మందకృష్ణ మాదిగను అరెస్టు చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. వెంటనే మందకృష్ణను విడుదల చేయాలన్నారు. సమావేశంలో నాయకులు సాగర్, నరేష్, శ్రీనివాస్, ప్రవీణ్ పాల్గొన్నారు.

వారసంత ప్రారంభంపై అవగాహన

తిర్యాణి, జనవరి 4: మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం వారసంత నిర్వహించేందుకు పోలీసులు వ్యాపారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ ఐబీ, తాండూర్‌లో ఏర్పాటు చేసే శనివారం వారసంతకు తిర్యాణి నుంచి అధిక సంఖ్యలో వెళుతున్నారని చెప్పారు. వారు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఓ స్వచ్ఛంద సంస్థ ద్వారా సంత ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పోలీసులు, టీఆర్ఎస్ నాయకులు మల్లేష్, శ్రీనివాస్‌గౌడ్, శంకర్, సర్పంచ్‌లు దేవ్, ఆత్రం లక్ష్మణ్, వ్యాపారులు పాల్గొన్నారు.

'లంబాడాలకు ధ్రువీకరణ పత్రాలు నిలిపివేయాలి'

వాంకిడి/లింగాపూర్/తిర్యాణి/కెరమెరి/సిర్పూర్(యూ) జనవరి 4 : లంబాడాలకు ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు నిలిపి వేయాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కొట్నక విజయ్ డిమాండ్ చేశారు. గురువారం లంబాడాలను ఎస్టీ జాబితనుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో తహసీల్దార్ మల్లికార్జున్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంబాడాలను ఎస్టీ జాబిత నుంచి తొలగించే వరకు ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో శాంతియుతంగా తమ హక్కుల సాధనకోసం ఉద్యమాలు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో కొలాం సంక్షేమ సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి సీడాం అన్నిగ, జేఏసీ నాయకులు సోయం భీంరావు, కనక అవినాష్, ఆత్రం సాయినాథ్, సోయం మాన్కు, ఎర్మీ శ్రీనివాస్ పాల్గొన్నారు. **లింగాపూర్‌లో** లంబాడాలకు కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయవద్దని తుడుందెబ్బ నాయకులు గురువారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో తుడుందెబ్బ మండలాధ్యక్షుడు ఆత్రం అనీల్, ప్రకాష్, నారాయణ, లింబారావు తదితరులు పాల్గొన్నారు.

తిర్యాణిలో లంబాడాలను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించాలని గురువారం తహసీల్దార్ అమృత్‌సాగర్‌కు ఆదివాసీ సంఘాల నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు తెలంగ్‌రావు, గుణవంతరావు, బషరత్ తదితరులు పాల్గొన్నారు. **కెరమెరిలో** లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీలు గురువారం తహసీల్దార్ రాజేశ్వరికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో గిరిజన సంఘాల ఆయకులు పెందూర్ మోహన్, కుడ్మెత సోము, కనక ప్రభాకర్, దుందెరావు, భీంరావు, పలు గ్రామాల నుంచి వచ్చిన గిరిజనులు పాల్గొన్నారు. **సిర్పూర్(యూ)లో** లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తుడుందెబ్బ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆత్రం భగవంతరావు, మొగలయ్య, శంకర్, సర్పంచ్ ఆత్రం ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

'మోడల్ స్కూల్ నుంచి లంబాడా ఉపాధ్యాయులను తొలగించాలి'

సిర్పూర్(యూ), జనవరి 4: మోడల్ స్కూల్‌లో పని చేస్తున్న లంబాడాల ఉపాధ్యాయులను తొలగించాలని గురువారం వైస్ ప్రిన్సిపాల్‌కు ఆదివాసీలు తీర్మానం కాపీని అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లంబాడాలు 342 ఆర్టికల్ ప్రకారం ఎస్టీలు కాదని ఇక్కడ వారు పని చేయడానికి అర్హులు కాదన్నారు. గతంలో 342 ఆర్టికల్ ప్రకారం గ్రామ సభ ఏర్పాటు చేసి తీర్మానం చేసిన కాపీని ప్రిన్సిపాల్‌కు అందజేశామని చెప్పారు. కార్యక్రమంలో పెందూర్ శంకర్, ఆత్రం కబీర్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళ్తాం

విలేకరుల సమావేశంలో ఎస్‌హెచ్ఓ బాలాజీ వరప్రసాద్



మాట్లాడుతున్న ఎస్‌హెచ్ఓ వరప్రసాద్

ఆసిఫాబాద్, జనవరి 4: ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళ్తామని ఆసిఫాబాద్ ఎస్‌హెచ్ఓ బాలాజీ వరప్రసాద్ అన్నారు. గురువారం పోలీసు సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని చెప్పారు. దీని కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్లపై తోపుడు బండ్లు, ఆటోలను నిలపకుండా ప్రత్యేక ప్రణాళిక రూపొందించనున్నామన్నారు. ఇప్పటికే ఆటో డ్రైవర్లతో మాట్లాడామని, త్వరలో ఆటోలకు ఒక ప్రత్యేక ప్రొఫైల్‌ను తయారు చేసి ప్రమాదాల నివారణకు దృష్టి సారిస్తామని అన్నారు. ప్రజలకు పోలీసులు 24 గంటల పాటు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆసిఫాబాద్ సర్కిల్ పరిధిలో పెట్రోలింగ్ టీంలతో గస్తీ చేపట్టి నేరాల అదుపునకు చర్యలు చేపట్టానున్నామని తెలిపారు. బ్లూ కోట్స్ టీంను ఏర్పాటు చేసి పట్టణంలో ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పెట్రోలింగ్ నిర్వహించి 100 కాల్స్‌పై తక్షణమే స్పందించేలా దృష్టి సారిస్తామన్నారు. సర్కిల్ పరిధిలో సిబ్బంది కొరత ఉందన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లామని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపారు.

[redacted] రుణ సమాచారం..

పీఎంఈజీపీ రుణాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 4: జిల్లాలోని నిరుద్యోగ యువతీయువకులు చిన్నతరహా పరిశ్రమలను స్థాపించుకోవడానికి ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం (పీఎంఈజీపీ) ద్వారా రుణం పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ సీతారాం నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 18 ఏళ్లుగల అభ్యర్థులు ఆర్థిక సహాయం ద్వారా ప్రాజెక్టులు /యూనిట్లు నెలకొల్పడానికి 2017-18 సంవత్సరానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రాజెక్ట్/యూనిట్ గరిష్ఠ వ్యయం తయరీరంగం కింద రూ.25 లక్షలు, సర్వీసు రంగం కింద రూ.10లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రాజెక్టులు/యూనిట్ నెలకొల్పేందుకు 25-35 శాతం వరకు, పట్టణ ప్రాంతాల్లో 15-25శాతం మార్జిన్ మనీ(విడిల్ ఎండెడ్ సబ్సిడీ) పొందవచ్చన్నారు. దరఖాస్తుదార్లు జనరల్ కేటగిరీ అయిన వారికి 10శాతం, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మాజీ సైనికోద్యోగులు, దివ్యాంగ మహిళ కేటగిరి అయినవారికి 5 శాతం కంట్రిబ్యూషన్‌గా పెట్టుబడి పెట్టాలి. ఈ పథకం కింద ఎస్టీ,ఎస్టీ దరఖాస్తుదార్లకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. అభ్యర్థి, తయారీ రంగం కింద రూ.10 లక్షలు, సర్వీసు రంగం కింద రూ.5లక్షల కంటే ఎక్కువ వ్యయంగల ప్రాజెక్టులు/యూనిట్లు నెలకొల్పేందుకు కనీసం 8వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, తయారీ రంగం కింద రూ.10 లక్షలు కంటే తక్కువ వ్యయం గల ప్రాజెక్టులు/యానిట్ల కోసం, సర్వీస్ కింద రూ.5 లక్షల కంటే తక్కువ వ్యయం గల ప్రాజెక్టుల కోసం విద్యార్హత అవసరం లేదన్నారు.

లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

ఆసిఫాబాద్, జనవరి 4: లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించేంత వరకు శాంతియుతంగా పోరాటం చేస్తామని తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు కోట్నాక విజయ్‌కుమార్ అన్నారు. గురువారం లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భౌమిక్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట బద్దంగా కాకుండా దొడ్డి దారిలో లంబాడీలు ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు పొందుతున్నారన్నారు. 1976లో 149 జీవో ప్రకారం విద్యా, రాజకీయ రంగాల్లో వెసులుబాటు కోసం తెచ్చిన జీవోను లంబాడాలను ఉద్యోగాలు,ఇతరత్రా వాటిలో లబ్ధి పొందుతున్నారని దీంతో ఆదివాసీలు తీవ్రంగా అన్యాయానికి గురవుతున్నారన్నారు. ఇక నుంచి లంబాడాలకు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలను జారీచేయకూడదని, గతంలో జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలను రద్దు చేసి జీవో నెం.149ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ నాయకులు మర్సుకోల సరస్వతీ, సుధాకర్, నవీన్, రాహుల్, ఆత్రం భీంరావు, సాయినాథ్, సీతారాం, జుగాదిరావు, రాము, రవి తదితరులు పాల్గొన్నారు.

శివారులపై శీతకన్ను



కాగజ్‌నగర్ ఆదర్శనగర్‌లో అసంపూర్తిగా ఉన్న ఇళ్లు

» శివారు కాలనీల్లో తిష్టవేసిన అసౌకర్యాలు

» కనీస వసతులకు నోచుకోని కాలనీవాసులు

ఆసిఫాబాద్, జనవరి 4: ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలన్న ఆశయంతో ప్రభుత్వం ఇంటి స్థలాలు పంపిణీ చేస్తోంది. గతంలో జిల్లాలో పలు మండలాల్లో అధికారులు స్థలాలు చూపగా కొందరు ఇళ్లు నిర్మించుకున్నారు. కొన్నిచోట్ల అధికారికంగా పత్రాలు జారీచేసినా మరికొన్నిచోట్ల ఏమి ఇవ్వలేదు. దీంతో కొందరు ఇళ్లు నిర్మించుకోగా మరికొందరు వదిలేశారు. ఇంకొందరు ఇతరులకు అమ్ముకున్నారు. ఆ స్థలాల్లో కొందరు ఇళ్లు నిర్మించుకుని కాలనీలు ఏర్పాటు చేసుకున్నారు. విద్యుత్, నీరు, రోడ్లు వంటి మౌలిక వసతుల కల్పనలో మాత్రం ప్రభుత్వం దృష్టి సారించకపోవడంతో అసౌకర్యాల మధ్యే అక్కడి ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారు. జిల్లాలో ప్రభుత్వం పంపిణీ చేసిన ఇళ్ల స్థలాలు, కాలనీల వసతులపై 'ఆంధ్రజ్యోతి' కథనం..



వైఎస్ఆర్ నగర్‌కు వెళ్లే రోడ్డు

అందరూ పేదలే..

కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో గతంలో ఇళ్ల స్థలాల కోసం వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. కొంత మంది పేదలకు రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిని గుర్తించి ప్లాట్లు కేటాయించారు. ఆసిఫాబాద్ పట్టణం జన్కాపూర్‌లోని సబ్‌జైలు వెనక ప్రభుత్వ భూమి సర్వే నం.143,145, 146, 148లలో 227 మందికి, ఎల్లారంనకు వెళ్లే మార్గంలో రోడ్డు పక్కన సర్వే నెం.249లో 145 ప్లాట్లు పేదలకు కేటాయించారు.2007-08లో మొత్తం 9.5ఎకరాల భూమిలో పేదలకు ఇంటి స్థలాలు కేటాయించారు. కొందరికి హక్కు పత్రాలు జారీ చేశారు. కొందరు కేటాయించిన స్థలాల్లో ఇళ్లు నిర్మించుకోగా మరికొందరు ఇతరులకు విక్రయించుకున్నారు. కొందరి స్థలాలు ఆక్రమణకు గురయ్యాయి. ఈ విషయంపై గతంలో కొందరు ఆందోళనకు దిగగా రెవెన్యూ అధికారులు సర్వే జరిపి వివాదం సద్దుమణిగేలా చేశారు. ప్రస్తుతం జైలు వెనక 70-80 మంది ఇళ్లు నిర్మించుకోగా మరో 30-40 ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. కాగజ్‌నగర్ మున్సిపాలిటీలోని ఆదర్శ కాలనీలో నిరుపేదలకు నివాస స్థలాలు, పక్కా గృహాలను మంజూరు చేయాలనే ప్రభుత్వ లక్ష్యం ఆచరణలో విఫలమవుతోంది. ఎనిమిదేళ్ల కిందట దాదాపు రూ. 2.90 కోట్లు ఖర్చు చేసినా ఒక్క లబ్ధిదారుడికి కూడా న్యాయం జరగలేదు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆశయం నెరవేరలేదు. 2006-07లో కాగజ్‌నగర్ పట్టణంలో 28 వార్డులను ఆదర్శ వార్డులుగా ఎంపిక చేశారు. ఆయా వార్డుల్లో నివాస స్థలాలు, పక్కాగృహాలు లేని వారిని 1,297 మందిని గుర్తించారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ స్థలం లేకపోవడంతో కాగజ్‌నగర్ మండలం బోరిగాం శివారులోని సర్వేనంబర్.70, 71, 72లలో ప్రైవేటు వ్యక్తుల నుంచి 72 ఎకరాలను రూ.2.90కోట్లు వెచ్చించి ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈ స్థలాన్ని మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణలో లేఅవుట్ తయారుచేశారు. రహదారులు, మురికి కాలువల నిర్మాణానికి ప్రభుత్వం రూ.25 లక్షలు కేటాయించింది. ఈ నిధులతో నామ మాత్రంగా నిర్మాణాలు చేపట్టారు. లేఅవుట్ ప్రక్రియ పూర్తైన తరువాత పట్టణంలో 1297 మంది లబ్ధిదారులకు స్థలాలను కేటాయించారు. వారిలో ఒక్కరు కూడా స్థలాన్ని సద్వినియోగం చేసుకోలేదు. గృహ నిర్మాణ సంస్థ అధికారుల ఆధ్వర్యంలో ఈ స్థలాల్లో ఎస్సీ లబ్ధిదారులకు దాదారు 30ఇళ్లు నిర్మించారు. రెండేళ్లుగా ఇక్కడ దాదాపు పది కుటుంబాలు నివాసముంటున్నాయి.

మౌలిక వసతులు శూన్యం..

ప్రభుత్వం ఇంటి స్థలాలు లేని పేద కుటుంబాలకు పంపిణీ చేసి ఇళ్ల స్థలాలను కాలనీలుగా ఏర్పాటు చేసుకున్నా మౌలిక వసతులకు దూరంగా ఉన్నాయి. కనీస వసతులైన తాగునీరు, విద్యుత్, రోడ్ల సదుపాయాలు లేక సతమతమవుతున్నారు. ఆయా కాలనీల్లో కొంత మంది ఇళ్లు నిర్మించుకున్నా మరి కొంత మంది ఇళ్ల నిర్మించుకోక పోవడంతో ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు, ముళ్ల పొదళ్లు ఏపుగా పెరడంతో రాత్రివేళ్లలో కాలనీల్లో పాముల బెడద, అధికమవుతున్నాయి. విద్యుత్ స్తంభాలు సరిపడా లేకపోవడంతో విద్యుత్ కనెక్షన్ పొందాలంటే రెండు నుంచి మూడు వందల మీటర్ల దూరం ఉన్నాయి. విద్యుత్ స్తంభాలు దూరంలో ఉండడంతో కొయ్యలు, వెదురుబొంగులను ద్వారా వైర్లను ఏర్పాటు చేసుకోవాల్సిన దుస్థితి నెలకొన్నది.

ఇక తాగునీటి విషయానికి వస్తే గతంలో నిర్మించిన బోర్‌వెల్‌లు పూర్తిగా చెడిపోవడం కుళాయి ద్వారా నీటి సరఫరా కాకపోవడంతో నిరుపేదలు తాగునీటికి కోసం అల్లాడుతున్నారు. నీటి సౌకర్యం లేక చాలా మంది ఇళ్ల నిర్మాణాలను మధ్యలోనే నిలిపివేయాల్సిన పరిస్థితి తలెత్తుతున్నది. ఈ కాలనీల్లో అంతర్గత రోడ్లు లేకపోవడంతో తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో ఈ కాలనీలు పూర్తిగా బురదమయంగా మారడంతో అసౌకర్యాల మధ్యే జీవనం వెళ్లదీస్తున్నారు. ఇదిలా ఉండగా తమకు కేటాయించిన ప్లాట్ల ఇళ్లను నిర్మించుకుందామంటే అక్కడ కనీస వసతులు లేకపోవడంతో కొంత మంది ఇళ్లు నిర్మించుకోవడానికి విముఖత వ్యక్తం చేస్తున్నారు. కాలనీలు ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా తమ సమస్యలను పట్టించుకునే నాథుడే కరువయ్యాడని నిరుపేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని, దీంతో తాము బిక్కుబిక్కుమంటూ జీవనం వెళ్లదీస్తున్నామని కాలనీవాసులు వాపోతున్నారు.

సమస్యలతో సతమతం..

- నారాయణ, పోచమ్మ కాలనీ



ప్రభుత్వం ప్లాట్లు కేటాయించినప్పటికీ మౌళిక వసతులు కల్పించలేదు. దీంతో సమస్యలతో సతమతమవుతున్నాం. తాగునీరు సౌకర్యం లేక పోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి సమస్యను పరిష్కరించాలి.

రోడ్లు నిర్మించాలి..

- నర్సయ్య, పోచమ్మ కాలనీ



కాలనీలో అంతర్గత రోడ్లు లేకపోవడంతో ప్రజలకు చాలా ఇబ్బందులవుతున్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో రోడ్లన్నీ బురదమయంగా మారి నడవలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కాలనీలో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు వెంటనే చేపట్టాలి.

పాముల బెడద..

-రమాదేవి, వైఎస్ఆర్ కాలనీ



కాలనీలో ఏపుగా ముళ్ల పొదళ్లు పెరగడంతో పాముల బెడద మరీ ఎక్కువైంది. రాత్రివేళల్లో ఆరు బయటకు వెళ్లాలంటే భయపడుతూ వెళ్లాల్సి వస్తోంది. చిన్న పిల్లలను బయటకు పంపించలేకపోతున్నాం. మా సమస్యలను ఎవరూ పట్టించుకుంటలేరు.

విద్యుత్ సౌకర్యం లేదు..

- తబిత, వైఎస్ఆర్ కాలనీ



కాలనీలో విద్యుత్ సౌకర్యం లేదు. దీంతో చీకట్లోనే మగ్గుతున్నాం. ఒకవేళ విద్యుత్ కనెక్షన్ కావాలనుకుంటే దూరంలోని విద్యుత్‌స్తంభాల నుంచి కనెక్షన్ తీసుకోవాలంటే ఆర్థికంగా భారవుతున్నది. స్తంభాలను ఏర్పాటుచేసి విద్యుత్ సమస్య తీర్చాలి.

మరుగుదొడ్ల నిర్మాణంలో అలసత్వం వద్దు

» జిల్లా పంచాయతీ అధికారి గంగాధర్‌గౌడ్

బెజ్జూరు, జనవరి 4: మరుగుదొడ్ల నిర్మాణంలో అధికారులు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పంచాయతీ అధికారి గంగాధర్‌గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో స్వచ్ఛభారత్ గ్రామీణ మిషన్‌పై అధికారులతో సమీక్షాసమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాను బహిరంగ మలమూత్ర విసర్జన రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇంటింటికి మరుగుదొడ్డి నిర్మించుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ఇప్పటికీ జిల్లాలో బెజ్జూరు మండలం మొదటి స్థానంలో ఉండగా ఈనెల 26 వరకు మండలంలోని మరో మూడు ఓడీఎఫ్ గ్రామాలుగా ఎంపిక చేసి వంద శాతం మరుగుదొడ్లు నిర్మించుకునేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు.ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్‌అసిస్టెంట్లు మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యాలు సాధించకపోతే వారిని తొలగించేందుకు కలెక్టర్‌కు సిఫారసు చేస్తానన్నారు.జిల్లా సహకార అధికారి మద్దిలేటి మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రత్యేకాధికారి భావనరుషి, ఎంపీడీఓ తోటాజీ, స్వచ్ఛ భారత్ ప్రేరక్ ప్రశాంత్, ఏపీఓ షాకీర్ ఉస్మాన్ పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 6, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రకటనలు, బోధన రంగాల వారికి అనుకూలం. చిన్నారుల విషయంలో బాధ్యతను నిర్వర్తిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతములు, చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రయాణాల్లో అసౌకర్యం కలుగుతుంది. వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఉత్సాహం కలిగించే సమాచారం అందుతుంది. సంకల్పం ఫలిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది. విద్య, ప్రయాణాలు, కాంట్రాక్టు వ్యవహారాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రవాణా, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బహుమతులు అందుకుంటారు. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడుల్లో నిదానం అవసరం. విలువైన వస్తువులు సేకరిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలుఫలిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగం, నూతన వ్యాపార విషయాల్లో ప్రోత్సాహకరం. ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. పట్టుదలతో పనిచేసి లక్ష్యాలు సాధిస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి. వ్యాపార వ్యవహారాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ రంగాల వారికి శుభప్రదం. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. దూరంలో ఉన్న ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. గృహ రుణాలు మంజూరవుతాయి. సహకార సంఘాలు, కాలనీ సమావేశాల్లో అసౌకర్యం కలుగుతుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. వేడుకలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో ఆశించిన ఫలితాలు రాకపోవచ్చు. ప్రముఖులతో సమావేశాలు సత్ఫలితాల నిస్తాయి. పెద్దల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తిచేస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో బంధుమిత్రుల సహకారం లభిస్తుంది. సంకల్పం ఫలిస్తుంది. ఆర్థికపరమైన సమావేశాలు, చర్చల్లో నిరాశ తప్పకపోవచ్చు. దూర ప్రయాణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పాత వస్తువుల విక్రయంపై దృష్టి సారిస్తారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. పెట్టుబడులపై దృష్టి పెడతారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రత్యర్థులపై కన్నేయండి. బృంద కార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. న్యాయ పోరాటాల్లో విజయం దోబూచులాడే అవకాశం ఉంది. దూరంలో ఉన్న బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సహోద్యోగుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. వృత్తిపరమైన శిక్షణకు అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఎస్సీ వర్గీకరణపై కేసీఆర్ నాన్చుడు ధోరణి

బీజేపీ పాలనలో దళితులపై దాడులు ▸▸ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి

బెల్లంపల్లిటౌన్, జనవరి4: ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్సీ వర్గీకరణపై నాన్చివేత ధోరణి అవలంబిస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి ఆరోపించారు. గురువారం బెల్లంపల్లి పట్టణంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీ ఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తుండగా అడ్డుకొని జైలులో నిర్బంధించారని విమర్శించారు. అక్రమంగా అరెస్ట్ చేసిన నాయకులను బేషరతుగా విడుదల చేయాలని వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో తీర్మానించి అఖిలపక్షాన్ని ఢిల్లీ పంపుతామని వారిని మోసగిస్తున్నారని ఆరోపించారు. టీఆర్ఎస్, బీజేపీలు ప్రజా సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు.

మావోయిస్టుల ఎజెండా అమలుపరుస్తామని గద్దెనెక్కిన కేసీఆర్ ప్రశ్నించే గొంతులను నొక్కుతూ నైజాంనవాబు ఎజెండాను అమలు పరుస్తున్నారని దుయ్యబట్టారు. ఫిబ్రవరి నెలలో సహకార సంఘాల కాలపరిమితి ముగుస్తున్నందున వాటికి ఎన్నికలు నిర్వహించాలన్నారు. దేశంలో నరేంద్రమోదీ పాలనలో దళితులపై దాడులు పెరిగాయని వెంకట్‌రెడ్డి ఆరోపించారు. మహారాష్ట్రలో అంబేద్కర్ మనుమడు ప్రకాశ్ అంబేద్కర్ ఆధ్వర్యంలో దళితులు ర్యాలీ నిర్వహిస్తుండగా మతోన్మాదులు రెచ్చిపోయి దాడికి తెగబడడం గర్హనీయమన్నారు. ఈ దాడులను సంఘటితంగా తిప్పి కొట్టేందుకు దేశంలో దళితులకు సీపీఐ పార్టీ అండగా ఉండి ఉద్యమిస్తుందని ఆయన పేర్కొన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలైన గుజరాత్, మహారాష్ట్రలో దళితులు, మైనార్టీలపై దాడులు చేస్తున్నారని ఆయన తెలిపారు.

అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుండా మల్లేశ్ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లా నేరెళ్లలో దళితులపై జరిగిన దాడిలో నిందితులను శిక్షించడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈనెల 6వ తేదీన సిద్దిపేట నుంచి నేరెళ్ల వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు గుండా మల్లేశ్ తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి కలవేని శంకర్, జగిత్యాల జిల్లా కార్యదర్శి బోయిని అశోక్, పట్టణ కార్యదర్శి మంతెన మల్లేశ్, జిల్లా సీనియర్ నాయకులు చిప్పనర్సయ్య, మిట్టపల్లి వెంకటస్వామి, నియోజకవర్గ కార్యదర్శి దర్ని సత్య నారాయణ, మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు దాగం మల్లేశ్, మామిడల రాజేశం, బయ్య మొగిలి, పుల్లం వెంకటేశ్, పట్టణ సహాయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వాహన యజమానులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

▸▸ మంచిర్యాల జిల్లా రవాణా శాఖ అధికారి కిష్టయ్య


మాట్లాడుతున్న జిల్లా రవాణా శాఖ అధికారి కిష్టయ్య

మంచిర్యాల రూరల్, జనవరి4: రవాణా వాహన యజమానులు కార్మిక శాఖ వద్ద వివరాలను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ (నమోదు) చేసుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి కిష్టయ్య పేర్కొన్నారు. గురువారం హాజీపూర్ మండలంలోని వేంపల్లిలో గల జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మోటర్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యాక్ట్ 1961, సెక్షన్ 3 ప్రకారం పర్మిట్ కలిగిన ప్రైవేట్ బస్సులు, స్కూల్ బస్సులు, ప్రైవేట్ సర్వీస్ వాహనాలు, మ్యాక్సి క్యాబులు, లారీలు, డీసీఎంలతో పాటు టెంపో ట్రావెల్స్, మొదలైన వాహనాలను నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. కార్మిక శాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోనట్లయితే సెక్షన్ 31 ప్రకారం రూ. 500 వరకు జరిమాన లేదా 3 నెలల వరకు జైలు శిక్ష విధించబడుతుందన్నారు. కార్మిక శాఖ వద్ద నమోదు పత్రం ఉన్న వాటినే మోటర్ వాహన లైసెన్స్ ఇవ్వబడునన్నారు. లైసెన్స్ లేనిచో రోడ్డుపై నడిపే వీలుండదని పేర్కొన్నారు. కార్మిక శాఖ వెబ్‌సైట్ www.labour.telagana.gov.in ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. ఐదుగురు గల కార్మికులకు రూ. 750, 6 నుంచి 25 మంది గల కార్మికులకు రూ.1500, 26 నుంచి 50 మంది కార్మికులకు రూ. 4వేల వరకు ఫీజులు ఉంటాయని తెలిపారు. జిల్లాలో 1201 వాహన యజమానులకు సంబంధించి నోటీస్‌లు జారీ చేశామన్నారు. కార్మిక శాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోనట్లయితే ఆ వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

అనంతరం జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ హేమలత మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 122 వాహన యజమానులు కార్మిక శాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. కార్మిక శాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లయితే కార్మికులకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు.

రేపటి నుంచి చపక్‌తక్రా అంతర్ జిల్లాల పోటీలు

శ్రీరాంపూర్, జనవరి4: తెలంగాణ స్థాయి అంతర్ జిల్లాల చపక్‌తక్రా ఛాంపియన్‌షిప్ పోటీలు ఈ నెల 6,7తేదీల్లో నస్పూర్ కాలనీలోని మనోరంజన్ సముదాయ్(సేవా భవన్)లో నిర్వహించనున్నట్లు చపక్‌తక్రా ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. ఇందులో పురుషులు, మహిళల జట్లు తెలంగాణలోని ఉమ్మడి పది జిల్లాల నుంచి పాల్గొంటాయని పేర్కొన్నారు. ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర పురుషులు, మహిళల జట్టును ఎంపిక చేసి ఫిబ్రవరి 3నుంచి 7వరకు కేరళ రాష్ట్రంలోని కొచ్చికోడ్‌లో జరుగబోయే జాతీయ స్థాయి పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు.

ఈ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్, ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్, మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు, మాజీ ఎంపీ, చపక్‌తక్రా అధ్యక్షుడు రాథోడ్ రమేష్, జీఎం సుభాని, మాజీ ఎమ్మెల్సీ వెంకట్రావ్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాల్లోని నాలుగు జిల్లాల పరిధిలోని క్రీడాకారులు ఈ పోటీలకు తరలిరావాలని కోరారు.

'అంధులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలి'


కేక్ కట్ చేస్తున్న అంధ విద్యార్థులు

మంచిర్యాల అర్బన్, జనవరి4: అంధులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందింపజేయాలని మంచిర్యాల జిల్లా సంయుక్త పాలనాధికారి సురేందర్‌రావు అన్నారు. గురువారం అంధుల లిపి నిర్మాత బ్రెయిలీ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాలనాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చరిత్రను మలుపుతిప్పిన మహనీయులు ఎందరో ఉన్నారని, అలాంటి వారి జీవిత చరిత్రలను తెలుసుకోవడం వల్ల మనకూ స్ఫూర్తి కలుగుతుందన్నారు. అంధుల కోసం ఒక్క లిపిని నిర్మించి వారి జీవితాల్లో వెలుగును నింపిన పరిశోధకుడు బ్రెయిలీ అని అన్నారు.

పట్టణంలో అంధుల పాఠశాలకు అవసరమైన భవనానికి స్థలాన్ని త్వరలోనే ఇస్తామని పేర్కొన్నారు. వారికి ఎలాంటి సౌకర్యాలు అందజేయాల్సిన అవసరం ఉందో వాటి గురించి ప్రభుత్వానికి నివేదిక పంపి త్వరలోనే కల్పించేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగుల జిల్లా అధికారి రవూఫ్‌ఖాన్ మాట్లాడుతూ నాలుగు జిల్లాలకు ఏకైక అంధుల పాఠశాల మంచిర్యాల పట్టణంలోనే ఉందన్నారు. ఈ పాఠశాలల్లో అంధులకు సరైన న్యాయం జరగాలంటే సొంత భవనం, పరికరాలు ఉండాల్సిందేనన్నారు. ఈ దిశగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని ఆయన అన్నారు. అనంతరం వివిధ శాఖల్లో ఉద్యోగాలు చేస్తున్న అంధులను సన్మానించారు. డిసెంబర్ 24న వరంగల్‌లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచి తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించిన అంధ విద్యార్థినులకు పురస్కారాలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళ ఆర్గనైజర్ అత్తి సరోజ, సీపీఓ సత్యనారాయణరెడ్డి, అంధుల పాఠశాల నిర్వాహకులు అశోక్‌రావు, పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

‘ఆపరేటర్ల బదిలీల్లో సీనియర్లకు అన్యాయం’

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి4: బదిలీలు, పదోన్నతుల్లో ప్రస్తుతం అనుసరిస్తున్న విధానం ఏగ్రేడ్ ఆపరేటర్లకు నష్టం కల్గించేలా ఉన్నదని తగు మార్పులు చేయాలని సింగరేణి ఆల్ ఈపీఆపరేటర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటేశ్వర్లు ఒకప్రకటనలో కోరారు. బీగ్రేడ్ నుంచి ఏగ్రేడ్ పదోన్నతి పొందడం కోసం దరఖాస్తు చేసుకున్న ఆపరేటర్లకు ఖాళీలను బట్టి ప్రాంతాల వారిగా సీనియర్లకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత విధానంలో ఏ గ్రేడ్, స్పెషల్ ఏ-గ్రేడ్ ఆపరేటర్లకు నష్టం జరుగుత్నుట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈనెలలో ఆపరేటర్లకు బదిలీల కోసం కౌన్సెలింగ్‌ను నిర్వహించాలని డిమాండ్ చేశారు.

విపత్తులో రక్షణ కవచం ‘సింగరేణి రెస్క్యూ’

▸ అనుక్షణం అప్రమత్తం ▸ సామాజిక సేవలోనూ ముందంజ ▸ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో సత్తా

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి4: భూమి పొరల్లో ప్రాణాలను పణంగాపెట్టి బొగ్గును వెలికితీస్తున్నారు సింగరేణి కార్మికులు. ఏక్షణాన పైకప్పు కూలుతుంతో, ఏవైపు నుంచి విష వాయువులు ఉక్కిరిబిక్కిరి చేస్తాయో, నీటి ఊటలు ఎక్కడ ముంచెత్తుతాయో తెలియదు. ఊహకు అందనిరీతిలో విరుచుకుపడే ప్రమాదాలు జరిగినపుడు ధైర్యంగా ఎదురొడ్డి ఆపదలో చిక్కుకున్నవారికి ఆపన్నహస్తం అందిస్తున్నది సింగరేణి రెస్క్యూటీం. కార్మికుల ప్రాణాలను కాపాడుతూ బొగ్గు ప్రాజెక్టులు, కోట్లు విలువ చేసే యంత్రసామగ్రి దెబ్బతినకుండా రక్షణ కవచంగా నిలిస్తున్నది ‘సింగరేణి రెస్క్యూ’.



గనిప్రమాద స్థలిలో రెస్క్యూ ఆపరేషన్



గోదావరిపుష్కరాల్లో రెస్క్యూ సేవలు

50ఏళ్ల ప్రస్థానం

సింగరేణి రెస్క్యూది 50ఏళ్ల చరిత్ర. 1968లో కొత్తగూడెం, బెల్లంపల్లిల్లో రెస్క్యూ స్టేషన్లు ప్రారంభించారు. ఇవి కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని సెంట్రల్‌మైన్స్ రెస్క్యూ ఆధీన ంలో పనిచేసేవి. 1985లో రెస్క్యూ నిబంధనలను సవరించి కోల్‌కంపెనీలకు అప్పగించడంతో సింగరేణి స్వతహాగా రెస్క్యూపై పూర్తిస్థాయిలో దృష్టి సారించింది. 1997లో రామగుండం ఏరియా-2 లో రెస్క్యూ ప్రధాన కేంద్రంగా ఏర్పాటుచేసి బలోపేతం దిశా అడుగులు వేసింది. కొత్తగూడెం, భూపాలపల్లి, మందమర్రి ఏరియాల్లో ప్రాథమిక రెస్క్యూ కేంద్రాలు ఉన్నాయి. ప్రస్తుతం సింగరేణిలో 630మంది సుశిక్షితులైన సిబ్బంది ఉన్నారు. అత్యాధునిక పరికరాలు, రెస్క్యూ ఆపరేషన్స్‌లో దేశంలోని మైనింగ్, ఖనిజ సంస్థలకు సింగరేణి రెస్క్యూ మార్గదర్శనంగా నిలుస్తున్నది.

అంతర్జాతీయ స్థాయి గుర్తింపు

సింగరేణి రెస్క్యూ అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందింది. భారతదేశం నుంచి ఇంటర్నేషనల్ మైన్స్ రెస్క్యూ బాడి (ఐఎంఆర్‌బీ)లో సభ్యత్వం కల్గిన ఏకైకసంస్థ సింగరేణి రెస్క్యూ. ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ రెస్క్యూని బలోపేతం చేసుకుంటున్నది. ఐదు సార్లు అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని సత్తా చాటింది.

▸ 2006 చైనాలో జరిగిన ఐదో అంతర్జాతీయ పోటీల్లో ఫస్ట్‌ఎయిడ్ విభాగంలో ఓవరాల్ సెకండ్‌ప్లేస్, రెస్క్యూ అండ్ బెంచ్‌మెంట్ టెస్ట్ విభాగంలో 5వ స్థానం సాధించింది.

▸ 2008 అమెరికాలో జరిగిన 6వ అంతర్జాతీయ పోటీల్లో రికగ్నైజేషన్ అవార్డు పొందింది.

▸ 2010 ఆస్ట్రేలియాలో జరిగిన 7వ అంతర్జాతీయ పోటీల్లో ఫస్ట్‌ఎయిడ్ విభాగంలో ఓవరాల్‌బెస్ట్‌గా నిలిచింది.

▸ 2012 ఉక్రేయిన్‌లో జరిగిన 8వ అంతర్జాతీయ రెస్క్యూ ఈవెంట్ విభాగంలో 6వ స్థానం, ఇంజనీరింగ్ ఎనాలసిస్ విభాగంలో 5వ స్థానం సాధించింది.

▸ 2016 ఆగస్టులో కెనడాలో జరిగిన 10వ అంతర్జాతీయ పోటీల్లో వివిధ విభాగాల్లో బహుమతులు సాధించింది. డిసెంబర్‌లో జరిగిన 48వ జాతీయస్థాయి పోటీల్లో తొమ్మిది బహుమతులు గెలుచుకుంది.

కీలకమైన రెస్క్యూ ఆపరేషన్లు

▸ 2016 ఏప్రిల్‌లో మందమర్రి ఏరియాలోని శాంతిఖని భూగర్భగనిపై కప్పు కూలిన ప్రమాదంలో ముగ్గురు కార్మికులు మృతిచెందారు. మృతదేహాల వెలికితీతకు 67 గ ంటల పాటు చేపట్టిన ఆపరేషన్ సింగరేణి రెస్క్యూ చరిత్రలోనే అత్యంతక్లిష్టమైనది.

▸ 2003లో 8ఏలో పైకప్పుకూలిన ప్రమాదంలో 20గంటలు శ్రమించి బొగ్గు పొరల్లో చిక్కుకున్న ముగ్గురిని ప్రాణాలతో కాపాడడమేగాక 12 మృతదేహాలను వెలికి తీసుకురావడంతో రెస్క్యూపాత్ర ఎంతో ఉన్నది.

▸ 2003 7ఎల్‌ఈపీ గనిలో నీటి ప్రవాహం ముంచెత్తి 17మంది గల్లంతై మరణించారు. వారి మృతదేహాలు కూడా లభ్యమయ్యే పరిస్థితి లేకుండా పోయింది. కానీ 24గంట లు రెస్క్యూటీం చేపట్టిన సాహసోపేతమైన ఆపరేషన్‌తో 17 మృతదేహాలను బయటకు తీయగలిగారు.

▸ 2010లో ఒంగోలు సమీపంలోని చీమకుర్తి వద్ద గ్రానైట్ మైన్‌లో జరిగిన ప్రమాదంలో 10మంది మృతిచెందగా ఆమృతదేహాలను అగ్నిమాపక సిబ్బంది వెలికితీయలేని పరిస్థితుల్లో సింగరేణి రెస్క్యూటీం చొరవతోనే మృతదేహాలను వెలికితీశారు. 2015లో రాష్ట్రవ్యాప్తంగా సంచలన సృష్టించిన రంగారెడ్డి జిల్లాలో బోరుబావిలో పడిన చిన్నారి మృతదేహాన్ని సైతం రెస్క్యూ సిబ్బందే బయటకు తీయగలిగారు.

సామాజిక బాధ్యతగా..

సింగరేణిలో ప్రమాదాలు జరిగినపుడు మాత్రమే కా కుండా రెస్క్యూసిబ్బంది ఇతర సామాజికసేవల్లోనూ తనవంతు సహాయసహకారాన్ని అందిస్తున్నది. గోదావరి పుష్కరాలు, సమక్క-సారలమ్మ జాతర, వినాయక నిమజ్జనం వంటి ఉత్సవాల్లో రెస్క్యూబృందం సేవలను అందిస్తున్నది. రోడ్డుప్రమాదాలు, అగ్నిప్రమాదాలు, బోరుబావిలో పడిన చిన్నారులను రక్షించడంలో సింగరేణి రెస్క్యూ ముందున్నది.

అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిలుపుతున్నాం
-వెంకటేశ్వరరెడ్డి (రెస్క్యూ జీఎం)



అంతర్జాతీయస్థాయిలో సింగరేణి రెస్క్యూ ఖ్యాతి పొందింది. కొత్తగా వచ్చే సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటున్నాం. సింగరేణి దగ్గర ఉన్న ఆధునిక పరికరాలు దేశంలో ఏసంస్థ వద్ద లేవు. రెస్క్యూని మరింత బలోపేతం చేయడానికి కొత్తగా 45మందికి శిక్షణ ఇస్తున్నాం. 15మంది ఇంజనీరింగ్ సర్వీసెస్ నుండి తీసుకునే ప్రతిపాదన ఉన్నది.

నేడు బాస్కెట్‌బాల్ పోటీలు

కాకతీయఖని, జనవరి4: భూపాలపల్లి ఏరియా స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు పట్టణంలోని డా.బీఆర్. అంబేద్కర్ స్టేడియంలో శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఏరియా అధికారి ప్రతినిధి డా.రాజేంద్రకుమార్ తెలిపారు. ఏరియాలోని కేటీకే 1వ గని, కేటీకే ఓసీ ఒక గ్రూపుగాను కేటీకే 5వ గని, కేటీకే 6వ గని ఒక గ్రూప్‌గాను కేటీకే 8వ గని (లాంగ్‌వాల్ ప్రాజెక్టు), వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు ఒక గ్రూపుగాను పోటీ పడనున్నట్లు తెలిపారు. పోటీలో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 9గంటలకు అంబేద్కర్ క్రీడా మైదానంలో హాజరు కావాలని కోరారు.

‘సమస్యల సాధనకు పోరాటం’

కాకతీయఖని, జనవరి4: సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల సాధన కోసం పోరాటం ఒక్కటే మార్గం అని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి మోటపలుకుల రమేష్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు ముగిసి మూడు నెలలు కావస్తున్నా గుర్తింపు పత్రం అందించకపోవడంలో అంతర్యంమేమిటని అన్నారు. కార్మికుల సమస్యలు ఎక్కడికక్కడ పేరుకపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.

శ్రీరాంపూర్ ఏరియాకు మణిహారం సౌర విద్యుత్‌ప్లాంట్

▸ పైలెట్ ప్రాజెక్టుగా కొనసాగుతున్న 100 కిలోవాట్ల ప్లాంట్ ▸ విజయవంతమైతే మరికొన్ని ఏర్పాటుకు ప్రతిపాదనలు

శ్రీరాంపూర్, జనవరి4: సింగరేణి కాలరీస్ శ్రీరాంపూర్ డివిజన్‌కు సౌర విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటు మరో కలికితురాయి కానుంది. ప్రస్తుతం బొగ్గు ఆధారిత విద్యుత్‌ను అందించేందుకు యాజమాన్యం థర్మల్ విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు చేసి విజయవంతం కావడంతో సౌర విద్యుత్ ప్రాజెక్టుపై దృష్టిసారించారు. శ్రీరాంపూర్ ఏరియాలో కనీసం 1000 కిలోవాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని యాజమాన్యం తలపెట్టింది. శ్రీరాంపూర్‌లోని సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో 100 కిలోవాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను ప్రారంభించారు. మొదటిసారిగా ఇక్కడ అతిపెద్ద సౌర విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసే క్రమంలోనే 100 కిలోవాట్ల ప్లాంట్‌ను నెలకొల్పుతున్న కంపెనీ దీన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టింది. ఈ వంద కిలోవాట్ల విద్యుత్ ప్రాజెక్టుకు కంపెనీ రూ.70లక్షలు వెచ్చిస్తుంది. ఇందులోంచి ఉత్పత్తి అయ్యే సౌరవిద్యుత్‌తో 80శాతం సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల అవసరాలకు, హాస్టల్‌కు వినియోగించనున్నారు. మిగిలిన 20శాతం విద్యుత్‌ను సింగరేణి హైస్కూల్, ఇతర విభాగాల అవసరాలకు వినియోగించనున్నారు. ఈ పైలెట్ ప్రాజెక్టు విజయవంతమైతే డివిజన్‌లో మరో మూడు చోట్ల విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. అన్ని కాలనీల్లో విద్యుత్ లైట్లు, జీఎం కార్యాలయం, ఓసీపీ, సీహెచ్‌పీ, ఇతర విభాగాల అవసరాలను సౌర విద్యుత్‌తో తీర్చాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. దీనిలో భాగంగానే మరో మూడు సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు కార్పొరేట్‌కు ప్రతిపాదనలు పంపించారు. అనుమతులు రాగానే పనులు ప్రారంభించనున్నారు. ఇప్పటికే సింగరేణిలోనే అతి పెద్ద ఏరియాగా ఆవిర్భవించిన శ్రీరాంపూర్‌లో సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పడితే డివిజన్‌కే మణిహారంగా మారనున్నాయి.



ప్లాంట్ కోసం భూమి పూజ చేస్తున్న జీఎం సుభాని (ఫైల్)

నూతన ప్లాంట్లకు ప్రతిపాదనలు పంపాం
- శ్రీరాంపూర్ జీఎం సుభాని

శ్రీరాంపూర్‌లో మరో 2,3 సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి అన్ని వసతులు కల్పిస్తామని, అనుమతి ఇవ్వాలని కార్పొరేట్‌కు ప్రతిపాదనలు పంపించాం. బొగ్గు ఆధారిత విద్యుత్ వినియోగం వల్ల ఖర్చు పెరుగుతుంది. ప్రకృతి పరంగా సూర్యరశ్మితో ఉత్పత్తి అయ్యే విద్యుత్‌కు తక్కువ రేటు, పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుంది.

బిట్స్

‘టీఎన్‌టీయూసీతోనే కార్మికులకు న్యాయం’

రామకృష్ణాపూర్, జనవరి4: కార్మికులకు టీఎన్‌టీయూసీతో న్యాయం జరుగుతుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెన్వాల్ సంజయ్ పేర్కోన్నారు. గురువారం రామకృష్ణాపూర్‌లో ఆయన మాట్లాడుతూ ఆర్కే ఓసీపీలో కాంట్రాక్టు పనులు చేపడుతున్న డాట్ కంపెనీ యాజమాన్యం కార్మికుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. దీంతో కార్మికుల కోసం యాజమాన్యంతో మాట్లాడి 12 గంటల నుంచి 8గంటల వరకు పని వేళల మార్పుకు కృషి చేశామన్నారు. అంతే కాకుండా కార్మికులకు ప్రమాదం జరిగినప్పుడు సింగరేణి ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని కోరామన్నారు. జీఓ ప్రకారం వేతనాలు కల్పించాలని యాజమాన్యం దృష్టికి తీసుకురావడంతో సమస్యలు పరిష్కరిస్తామని అంగీకరించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు వెంకటేష్, వాసాల సాగర్,శేఖర్, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్జీ-2 ఉత్పత్తిపై సమీక్ష

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి4: ఆర్జీ-2 డివిజన్ ఉత్పత్తి, ఉత్పాదకతలపై గురువారం సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) చంద్రశేఖర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. డివిజన్‌లో కీలకమైన ఓసీపీ-3 విస్తరణ, బొగ్గు ఉత్పత్తికి సంబంధించిన వివరాలను పీఓను అడిగి తెలుసుకున్నారు. రెండు భూగర్భ గనులైన 7ఎల్‌ఈపీ, వకీల్‌పల్లెగనుల్లో ఎస్‌డీఎల్, ఎల్‌హెడ్ యంత్రాల పనితీరుపై వివరాలు తెలుసుకున్నారు. డివిజన్ వార్షిక లక్షాన్ని చేరుకునేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఉత్పత్తి పెరుగుదలకు సూచనలు చేశారు. ఈసమావేశంలో జీఎం విజయబాబు, పీఓ రమేష్, ఐఈడీ జీఎం రుశేంద్రుడు, ఎస్‌ఓటూ జీఎం రవీందర్, ఏజంట్ కరుణాకర్, గనుల మేనేజర్లు ప్రసాద్, నర్సిహారావు పాల్గొన్నారు.

కార్మికుడి కుటుంబానికి చెక్కు అందజేత

గోదావరిఖని, జనవరి4: ఆర్‌జీ-1 జీడీకే 5వ గనిలో ఫిట్టర్‌గా పనిచేస్తూ మృతిచెందిన వెనగంటి రామకృష్ణయ్య కుటుంబానికి సింగరేణి యాజమాన్యం మ్యాచింగ్‌గ్రాంటు అందజేసింది. గురువారం గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆర్‌జీ-1 జీఎం విజయపాల్‌రెడ్డి రామకృష్ణయ్య సతీమణికి రూ.15,37,000 మ్యాచింగ్ గ్రాంట్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ రామకృష్ణ మృతిచెందడం బాధాకరమన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. విధి నిర్వహణలో అనుకోని సంఘటనలు లేదా 24 గంటల లోపు సహజ మరణం, అకాల మరణం పొందిన కార్మికులకు, గని ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు మ్యాచింగ్ గ్రాంటు ఆర్థిక తోడ్పాటుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీడీకే 5, 11గ్రూప్ ఏజెంట్ మనోహర్, గని మేనేజర్ రవీందర్, డీజీఎం(పర్సనల్) హనుమంతరావు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

ఉరేసుకుని యువతి మృతి

సిర్పూర్(యు), జనవరి 4: మండలంలోని పంగిడి గ్రామ పంచాయతీ పరిధిలో గల పవర్‌గూడకు చెందిన సునీత(18) చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు గురువారం ఎస్సై రామారావు తెలిపారు. సునీత ఈ నెల 1న ఇంటి నుంచి ఎవరికి చెప్పకుండా వెళ్లి పోయిందన్నారు. కుటుంబ సభ్యులు గాలించగా జాడ తెలియరాలేదన్నారు. గురువారం గ్రామ పొలిమేరలో గల చెట్టుకు ఉరేసుకుని కనిపించిందన్నారు. మృతురాలి మానసిక స్థితి బాగా లేదన్నారు. గతంలో కూడా ఒకసారి పురుగుల మందు తాగడంతో కుటుంబ సభ్యులు చికిత్స చేయించారు. మృతురాలి తండ్రి బావురావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ముగ్గురికి జైలు

తాండూర్, జనవరి 4 : అతిగా మద్యం తాగి వాహనాలు నడిపిన ముగ్గురికి 4రోజుల జైలు శిక్ష పడింది. మాదారం ఎస్సై బి.రాములు తెలిపిన వివరాల ప్రకారం కె.చిరంజీవి, చబిల్దాస్‌జగ్దే, ఆర్.క్రిష్ణారావులు అతిగా మద్యం తాగి వాహనాలు నడుపుతూ డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డారు. వారిని బెల్లంపల్లి ఫస్ట్ క్లాస్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ప్రసాద్ ముందు హాజరుపర్చాం. దీంతో కె.చిరంజీవి, చబిల్దాస్‌జగ్దేలకు 4రోజులు, క్రిష్ణారావుకు 3రోజుల సాధారణ జైలు శిక్ష విధించినట్లు ఎస్సై బి.రాములు తెలిపారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

కాగజ్‌నగర్‌రూరల్, జనవరి 4: మండలంలోని సీతానగర్‌కు చెందిన మౌల్కర్ మోహన్(30) అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఈసుగాం ఎస్సై సుధాకర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. నెల రోజుల క్రితం మోహన్ భార్య అమృత, ప్రియుడు శంకర్‌తో కలిసి తన మామను హత్య చేసింది. ఈ క్రమంలో జైలు శిక్ష ఖరారు కాగా ఓ వైపు తండ్రి మృతి చెందడం, మరో వైపు భార్య జైలు పాలు కావడంతో మనస్థాపానికి గురైన మోహన్ మద్యంకు బానిసై ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై తెలిపారు. బుధవారం రాత్రి తన సోదరుడు బాపు ఇంటికి వెళ్లి భోజనం చేసిన అనంతరం తన ఇంటిలోనే నిద్రించడానికి వెళ్లాడని గురువారం ఉదయం వెళ్లి చూడగా అపస్మారక స్థితిలో పడి ఉండడాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు మృతుడి సోదరుడు పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు. ఓ వైపు తాతా మృతి చెందగా, తల్లి జైలు పాలు కాగా తండ్రి కూడా మృతి చెందడంతో వారి కుమారులు, కుమార్తె రోధించిన తీరు అందిరిని కలిచి వేసింది. మృతుడి సోదరుడు బాపు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. సంఘటన స్థలాన్ని రూరల్ సీఐ ప్రసాద్‌రావు పరిశీలించారు.



మౌల్కర్ మోహన్ మృతదేహం

పోటాపోటీగా రెడ్‌క్రాస్ ఎన్నికలు

- సాధారణ ఎన్నికలను తలపించిన జిల్లా కమిటీ ఎన్నికలు

మంచిర్యాల అర్బన్, జనవరి 4: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల కమిటీ ఎన్నికలు బుధవారం ఎఫ్‌సీఐ ఫంక్షన్ హాల్‌లో జరిగాయి. సొసైటీ ఏర్పడినప్పటి నుంచి 9 సంవత్సరాలుగా ఏకగ్రీవంగా కమిటీ సభ్యుల ఎంపిక జరుగుతూ వచ్చింది. కానీ ఈ సారి పది మంది సభ్యులను ఎన్నుకోవాల్సి ఉండగా 21 మంది అభ్యర్థులు ఎన్నికల భరిలో నిలిచారు. దీంతో పోటీ ఉత్కంఠంగా ఉండటంతో ఎన్నికల ప్రచారం సాధారణ ఎన్నికలను తలపించినట్లైంది. జిల్లాలో 2,850 మంది ఓట్లు ఉండగా 1,026 మంది ఓటు వేశారు. ఇందుకు గాను 5 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. ఎన్నికల అధికారిగా జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి అసిస్టెంట్ ఎన్నికల అధికారులుగా తారా మణి రవికిషోర్‌లు వ్యవహరించారు. బుధవారం ఉదయం 7నుంచి మధ్యాహ్నా 3గంటల వరకు పోలింగ్ జరిగింది. ఓట్ల లెక్కింపు సాయంత్రం 4గంటలకు మొదలై రాత్రి 9:30గంటల వరకు కొనసాగింది. గెలిచిన పది మంది సభ్యులు కలిసి చైర్మన్ వైస్ చైర్మన్‌లను ఎన్నుకోవాల్సి ఉండగా అభ్యర్థుల మధ్య ఏకాభిప్రాయం ఉండటంతో చైర్మన్ ఎన్నికను వాయిదా చేస్తున్నట్లు ఎన్నికల అధి కారి సంజీవరెడ్డి తెలిపారు. దీంతో రెండు రోజుల్లోగా కమిటీని ఎన్నుకోవాలని, సాధ్యం కాకపోతే సీక్రెట్ బ్యాలెట్ పద్ధతిలో ఎన్నిక ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల్లో గెలిచిన మెంబర్లు

● గెలిచిన అభ్యర్థులు వీరే...

చందూరి మహేందర్‌రెడడ్డి (634) ఓట్లు, కంకనాల భాస్కర్‌రెడ్డి (392), పడాల రవీందర్ (369), కాసర్ల శ్రీనివాస్ (364), మధుసూదన్‌రెడ్డి (355), వ్యాసభట్ రాధాకృష్ణ (351), వీవీ సత్యనారాయణ మూర్తి(325), కే సత్యపాల్‌రెడ్డి (305), ఎడ్ల కిషన్ (290), ఎస్ నాగేంధర్‌రావు (279)ఓట్లు.

చెత్త వీధుల్లో వేస్తే ఇక జరిమానే...

- ● చెత్త సేకరణకు ప్రత్యేక పాయింట్లు
- ● మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్

మంచిర్యాల టౌన్, జనవరి 4: ఇళ్లు, షాపుల్లోని చెత్తతోపాటు ఇతర వ్యర్థ పదార్థాలను ఇక మీదట వీధుల్లో పడవేస్తే భారీ మొత్తంలో జరిమానాలు విధించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా గురువారం మంచి ర్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమీపంలోని రైతు బజార్ ఆవరణలో స్థానిక మహిళలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్, చైర్‌పర్సన్ మామిడిశెట్టి వసుంధరతో కలిసి మాట్లాడుతూ చెత్తను వీధుల్లో పడవేయకుండా ఆయా వీధుల్లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే కలెక్షన్ పాయింట్‌లో వేయాలని సూచించారు. కొందరు వ్యక్తులు ఇళ్ల మరమ్మతులకు చెందిన వ్యర్థ పదార్థాలను సైతం వీధుల్లో వేస్తున్నారని, వాటిని ఊరవతల పడవేయాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా రైతు బజార్ ఆవరణలో ఉన్న చెత్తను తొలగించి శుభ్రపరుస్తున్నామని, తిరిగి అందు లో చెత్త వేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా చెత్త శుద్ధికై....చిత్త శుద్ధితో కదులుదాం... పట్టణ పరిశుభ్రత...ప్రతి పౌరుని బాధ్యత..., పరిసరాల శుభ్రత....మన ఆరోగ్యానికి భద్రత అనే నినాదాలు ప్రచురించిన బ్యానర్లతో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ సాంబయ్య, 22వ వార్డు కౌన్సిలర్ మాదంశెట్టి రమాదేవి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ సుదమల్ల హరికృష్ణ, కోఆప్షన్ సభ్యుడు నజీరోద్దీన్, ఏఈలు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



కొండపూర్ యాప వద్ద పికెటింగ్ నిర్వహిస్తున్న పోలీసులు

మండలంలో కొనసాగుతున్న పోలీస్ బందోబస్తు

- నెట్‌వర్క్ లేక నిలిచిపోయిన సేవలు
- ఇబ్బందుల్లో ప్రజలు

కాసిపేట, జనవరి4: పది రోజులుగా మండలంలో నెట్‌వర్క్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో మండలంలోని ప్రజలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. గత నెల 24న జన్నారంలో ఆదివాసీ, లంబాడీల మధ్య నెలకొన్న వివాదం మూలంగా ఏజెన్సీ మండలాల్లో పోలీసు బలగాలను భారీగా మోహరించారు. సున్నిత సమస్య కావడంతో ఆందోళన చెలరేగితే అదుపు చేయడం కష్టమని భావించిన పోలీస్ ఉన్నతాధికారులు ముందస్తు చర్యల్లో భాగంగా ఏజెన్సీ గిరిజన గ్రామాల్లో డిసెంబర్ 26 నుంచి పోలీస్ పికటింగ్‌లను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాలతో పాటు మండల కేంద్రంలో ఇంటర్‌నెట్ నెట్‌వర్క్‌ను నిలిపివేశారు. నెట్‌వర్క్ వల్ల సామాజిక మాధ్యమాల్లో వచ్చే సమాచారంతో ఆందోళనలు ఎక్కువ అవుతాయన్న నేపథ్యంలో నెట్‌వర్క్‌లను నిలిపివేశారు. మండల కేంద్రానికి వివిధ ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చే ప్రజలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి నెట్‌వర్క్‌లను పునరుద్ధరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

జిల్లాలో జోరుగా కోడి పందాలు

- మందమర్రిలో నలుగురి అరెస్ట్
- సెల్‌ఫోన్లు , నగదు స్వాధీనం

(ఆంధ్రజ్యోతి, మంచిర్యాల) : సంక్రాంతి పండగకు మరో వారం రోజులు ఉండగానే మంచిర్యాల జిల్లాలో జోరుగా కోడి పందాల ఆటలు జరుగుతున్నాయి. జిల్లాలోని ఆయా గ్రామాల్లోని ఊరు శివారులో గుట్టుచప్పుడుగా కోడి పందాలు నిర్వహిస్తున్నారు. గురువారం మందమర్రిలోని చెంచు కాలనీ శివారులో కోడి పందాలు ఆడుతున్న సురేష్, ఏడుకొండలు, టీ శంకర్, గౌతమ్‌లను పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రెండు సెల్‌ఫోన్‌లు, రూ. 5,500ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని ఎస్సై భాస్కర్‌రావు దర్యాప్తు జరుపుతున్నారు. గత కొద్ది రోజులుగా ఈ ప్రాంతంలో కోడి పందాల ఆటలపై పోలీసులు నిఘా పెట్టారు. పక్కా సమాచారం మేరకు గురువారం కోడిపందాలు నిర్వహిస్తున్నవారినిపట్టుకున్నట్లు తెలిపారు. మంచిర్యాల జిల్లాలో జోరుగా కోడి పందాలు గుట్టుచప్పుడుగా జరుగుతున్నట్లు తెలుస్తోం ది. ఇప్పటికే ఈ కోడి పందాల్లో పెద్ద ఎత్తున డబ్బులు పోగొట్టుకున్నట్లు సమాచారం.



కోడి పందాలు ఆడుతూ పట్టుబడిన వ్యక్తుల అరెస్ట్‌ను చూపుతున్న పోలీసులు

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి

- తెలంగాణ బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వసుల సుభాష్

మంచిర్యాల అర్బన్, జనవరి4: బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జిల్లా కమిటీలు కృషి చేయాలని తెలంగాణ బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వసుల సుభాష్ అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ బాలల హక్కుల ప్రజా వేదిక సమావేశం నిర్వహించారు. ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వం విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఇటుకబట్టీలు హోటల్‌లలో, ఫ్యాక్టరీల్లో పని చేస్తున్న బాల కార్మికులకు అవగాహన కల్పించి పాఠశాలలో చేర్పించాలి. ఎవరైనా బాల కార్మికులు ఉన్నట్లు గమనిస్తే 1098 టోల్‌ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలన్నారు. బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర వ్యాప్తంగా కమిటీల నిర్మాణం చేపడుతున్నామని దీనిలో స్వచ్ఛంద, యువజన సంఘాల నాయకులు రిటైర్డ్ ఉద్యోగులు కమిటీలో భాగస్వామ్యం చేస్తున్నట్లు పేర్కొన్నారు. బాలికలపై జరుగుతున్న లైంగిక నేరాలను తరిమికొట్టాలన్నారు. సమాజంలో మార్పు కోసం చైతన్యం కల్పిద్దామని చేయి చేయి కలుపుదామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పిడిశెట్టి రాజు, జిల్లా కన్వీనర్ వీ మహేష్, కమిటీ సభ్యులు, కవిత, సంజీవ్, గణపతి, ప్రకాష్‌లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వసుల సుభాష్

కృషి, పట్టుదల ఉంటే
సివిల్స్ కష్టం కాదు

- కష్టంగా కాకుండా ఇష్టంగా చదవాలి
- పేదలకు సేవ చేయాలనే తపనే విజేతగా నిలిపింది
- ప్రజల కష్టాలను నా కష్టాలుగా భావించి ముందుకెళ్తా
- బెల్లంపల్లి సబ్ కలెక్టర్ పాములసాయి రాహుల్‌రాజ్



బెల్లంపల్లి, జనవరి 4 కృషి పట్టుదల ఉంటే సివిల్స్ సాధించడం పెద్ద కష్టంకాదని యువ ఐఏఎస్ అధికారి, బెల్లంపల్లి సబ్ కలెక్టర్‌గా నియమితులలైన పాములసాయి రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. కష్టంగా కాకుండా ఇష్టంగా చదవాలని సూచించిన ఆయన, పేదలకు సేవ చేయాలనే తపనే తనను విజేతగా నిలిపిందని చెప్పారు. గురువారం బెల్లంపల్లిలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం 'ఆంధ్రజ్యోతి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.. ఆ విశేషాలు ఆయన మాటల్లోనే..

పేదలకు సేవ చేసేందుకే..

మాది హైదరాబాద్. నాన్న పాముల సాయి ప్రసాద్‌రావు. అమ్మ సాయి జ్యోతిక. మా నాన్న బ్యాంకు ఉద్యోగి. కష్టపడి నన్ను చదివించారు. జేఎన్‌టీయూలో ఇంజనీరింగ్ పూర్తయ్యాక మూడున్నరేళ్లు ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేశాను. నెలకు లక్షల రూపాయల వేతనం. జీవితం సాఫీగా సాగిపోయేదే కానీ ఎక్కడో ఏదో అసంతృప్తి వెంటాడేది. ఎలాగైనా పేదలకు సేవచేయాలనిపించేది. అందుకు సివిల్స్ ఉత్తమ మార్గమనే నిర్ణయానికి వచ్చాను. 2013లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగానికి రాజీనామా చేశాను. అంతకుముందే నా ఆశయాన్ని తల్లిదండ్రుల ముందు ఉంచాను. వారితో పాటు మా బంధువులు కూడా కొంతవరకు అభ్యంతరం చెప్పారు. కానీ నేను వెనక్కి తగ్గలేదు. 2013-14లో సీరియస్‌గా ప్రిపేర్ అయ్యాను. ప్రిలిమ్స్, మెయిన్స్‌లో మంచి మార్కులే వచ్చినా ఇంటర్వ్యూలో దెబ్బతిన్నాను. ఈ సారి మరింత కసిగా ప్రయత్నించాను. 2014-15లో విజయం సాధించాను. అఖిల భారత స్థాయిలో 375వ ర్యాంకు సాధించి, ఐఏఎస్‌కు ఎంపికయ్యాను. మా తల్లి దండ్రుల ఆనందానికి అవధుల్లేవు.

చిన్నతనం నుంచి చదువులో చురుకే..

నేను చిన్నతనం నుంచి చదువులో చురుకే. కష్టపడి చదివేవాడిని. ఆటైనా పాటైనా చదువు తర్వాతే! పదో తరగతి నుంచి ఇంటర్, ఎంసెట్.. ఇలా అన్నింటా రాష్ట్రస్థాయిలో టాప్ ర్యాంకులు సాధించాను. అలా టీసీఎస్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో మంచి ఉద్యోగం సాధించాను. పోటీ పరీక్షలంటే నాకు చిన్నతనం నుంచి కొట్టిన పిండే. ప్రతి ఒక్కరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి.

ప్రజల కష్టాలను నా కష్టాలుగా భావిస్తా..

నేను ప్రజా సేవ చేసేందుకే సివిల్స్ ఎంచుకున్నాను. అందువల్ల ప్రజల కష్టాలను నా కష్టాలుగా భావించి ముందుకెళ్తా. సబ్ కలెక్టర్‌గా నాకు బెల్లంపల్లిలో మొదటి పోస్టింగ్ రావడం అదృష్టంగా భావిస్తున్నా. ప్రజలకు విద్య, వైద్యం సక్రమంగా అందేలా చూడడం నా మొదటి ప్రాధాన్యత. వ్యవసాయంపైనా దృష్టి సారిస్తా. నా పరిధిలోని ప్రతి గ్రామంలో పాఠశాలలు, ఆసుపత్రులను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తా. ఎలాంటి చర్యలు తీసుకుంటే విద్య, వైద్యం సక్రమంగా అందుతాయో అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిస్తా.

బెల్లంపల్లి సబ్ కలెక్టర్, యువ ఐఏఎస్ అధికారి రాహుల్ రాజ్



ఐఏఎస్ శిక్షణలో స్నేహితులతో సబ్ కలెక్టర్ రాహుల్ రాజ్

కలెక్టర్ చొరవతో..
కల సాకారం దిశగా..

"వారంతా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులు.. నీట్, ఎంసెట్ రాసి, వైద్యులుగా, ఇంజనీర్లుగా ఎదగాలని కలలు కంటున్నారు.. కానీ కోచింగ్ తీసుకునే ఆర్థిక స్థోమత లేక ఏం చేయాలో పాలుపోని స్థితిలో కలెక్టర్ కర్ణన్ చొరవతీసుకున్నారు.. జిల్లావ్యాప్తంగా 120 మంది ఎంపీసీ, బైపీసీ విద్యార్థులను ఎంపిక చేసి, మందమర్రిలో ఉచితంగా నీట్, ఎంసెట్‌కు కోచింగ్ ఇప్పిస్తున్నారు.. నిష్ణాతులైన అధ్యాపకుల బోధనలో విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకునే దిశగా ముందుకుసాగుతున్నారు.."

– మందమర్రి

- మందమర్రిలో ఉచితంగా నీట్, ఎంసెట్ శిక్షణ
- మంచిర్యాల జిల్లాలో 120 మంది ఎంపిక
- నిష్ణాతులైన అధ్యాపకులతో బోధన
- ఉచిత వసతి, భోజన ఏర్పాట్లు
- హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

ప్రత్యేక పరీక్ష ద్వారా ఎంపిక

ఇంటర్మీడియెట్ ఎంపీసీ, బైపీసీ చదువుతున్న జిల్లా విద్యార్థులకు ఉచిత ఎంసెట్, నీట్ శిక్షణ ఇవ్వాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కర్ణన్ నిర్ణయించారు. ఆయన ఆదేశాల మేరకు జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి బీనారాణి, జిల్లావిద్యాధికారి రవికాంత్‌రావు సహా విద్యాశాఖ అధికారులు జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియెట్ ఎంపీసీ, బైపీసీ రెండో సంవత్సరం చదువుతున్న పేద విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించారు. సుమారు 750 మందికి పైగా విద్యార్థులు ముందుకురావడంతో వారికి గతేడాది నవంబర్ 20న మంచిర్యాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాత పరీక్ష నిర్వహించారు. వారు సాధించిన మార్కుల ఆధారంగా 120 మందిని ఎంపిక చేశారు. వీరిలో 90 మంది బాలికలు కాగా, 30 మంది బాలురు కావడం విశేషం. ప్రస్తుతం వీరికి మందమర్రిలోని ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల, కస్తూర్బా పాఠశాల కేంద్రంగా నాలుగు నెలల పాటు ఇవ్వనున్న శిక్షణ ఇటీవలే ప్రారంభమైంది.

నిష్ణాతులైన అధ్యాపకులతో..

ఈ ఏడాది ఏప్రిల్‌లో నీట్, ఎంసెట్ జరగనుండగా, అప్పటివరకు శిక్షణ కొనసాగనుంది. ఇందుకోసం మందమర్రిలోని ఆయా పాఠశాలల్లో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. బాలబాలికలకు వేర్వేరుగా వసతి కల్పించారు. నాణ్యమైన భోజనం అందిస్తున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి నిష్ణాతులైన అధ్యాపకులను రప్పించి శిక్షణ ఇప్పిస్తున్నారు. విద్యార్థులకు కళాశాలలో రెగ్యూలర్ తరగతులతో పాటు ఉదయం 6 నుంచి 9 గంటల వరకు సాయంత్రం 6 నుంచి 8:30 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. నీట్, ఎంసెట్‌లో మంచి ర్యాంకులు సాధించేందుకు అవసరమైన అన్ని అంశాలను క్షుణ్ణంగా బోధిస్తున్నట్లు అధ్యాపకులు చెబుతున్నారు. విద్యార్థులకు వచ్చిన అనుమానాలను ఎప్పటికప్పుడు తీరుస్తూ, ప్రోత్సహిస్తున్నారు. వారికి కావాల్సిన స్టడీ మెటీరియల్‌ను కూడా అధికారులే అందజేస్తున్నారు. ఈ శిక్షణ, విద్యార్థులకు అందిస్తున్న వసతి, భోజన సౌకర్యాలను ఇంటర్మీడియెట్ అధికారి బీనారాణి, జిల్లావిద్యాధికారి రవికాంత్‌రావు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. కాగా బయట లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తే తప్ప దొరకని కోచింగ్‌ను ఉచితంగా ఇప్పిస్తుండడంపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు చొరవ తీసుకున్న కలెక్టర్ కర్ణన్, విద్యాధికారి రవికాంత్‌రావుకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



తరగతి గదిలో విద్యార్థులు

విద్యార్థులకు సూచనలు, సలహాలు ఇస్తున్న డీఈఓ రవికాంత్‌రావు

డాక్టర్ కావాలని ఉంది..



– శ్రావ్య, బైపీసీ, వేమనపల్లి

నేను బైపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాను. రాత పరీక్ష ద్వారా ఉచిత కోచింగ్‌కు ఎంపికయ్యాను. మందమర్రిలో మాకు అందిస్తున్న శిక్షణ బాగుంది. మేము ఉండేందుకు ప్రత్యేక గదులను కేటాయించారు. మంచి భోజనం అందిస్తున్నారు. ఎంసెట్‌లో మంచి ర్యాంకు సాధిస్తాననే నమ్మకం ఉంది. ఎలాగైనా ఎంబీబీఎస్ చదివి, డాక్టర్‌నవుతా. ప్రజలకు సేవ చేయాలనేదే నా ఆశయం.

ఇంజినీర్ కావాలని ఉంది..



– బానోత్ అరుణ్, దండేపల్లి

ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న మా లాంటి వారికి ఉచిత ఎంసెట్ శిక్షణ ఇప్పిస్తున్న కలెక్టర్, విద్యాధికారికి కృతజ్ఞతలు. మా భవిష్యత్ కోసం వారు ఎంతో ఆలోచిస్తున్నారు. అందువల్ల ఈ ఉచిత ఎంసెట్ శిక్షణను సద్వినియోగం చేసుకుంటాం. మంచి ర్యాంకును సాధించి ఎలాగైనా ఇంజినీర్‌నవుతా. సమాజం గర్వించే స్థాయికి ఎదిగేందుకు కృషిచేస్తా.

ఏటా ఏర్పాటుచేయాలి..



– సీహెచ్ వెంకటేష్, దండేపల్లి

ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థుల కోసం ఏటా ఇలాంటి ఉచిత ఎంసెట్ కోచింగ్ ఏర్పాటు చేయాలి. తద్వారా ఎంతో మంది నీట్, ఎంసెట్‌లో ర్యాంకులు సాధించగలరు. ఇక్కడ శిక్షణ బాగుంది. ఎలాగైనా ఎంసెట్‌లో ర్యాంకు సాధించి, ఇంజనీరింగ్ పూర్తి చేస్తా. ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే నా లక్ష్యం.

సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కావాలని ఉంది..



– వెంకటచారి, దండేపల్లి

మాలాంటి పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఇలాంటి ఉచిత ఎంసెట్ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఏప్రిల్‌లో జరిగే ఎంసెట్‌లో తప్పకుండా మంచి ర్యాంకు సాధిస్తా. ఎలాగైనా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కావాలనే లక్ష్యంతో చదువుతున్నా. ఈ శిక్షణ తరగతులు చాలా బాగున్నాయి. నిష్ణాతులైన అధ్యాపకులతో బోధించడమే గాక, మంచి భోజనం పెడుతున్నారు. కోచింగ్ ఇప్పిస్తున్న కలెక్టర్‌కు కృతజ్ఞతలు.

ఎలాగైనా డాక్టర్‌నవుతా..



– మౌనిక, లక్షెట్టి పేట, బైపీసీ

ఈ ఉచిత శిక్షణ మాకు ఎంతగానో ఉపయోగపడుతున్నది. అధికారులు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయం. నీట్‌లో మంచిర్యాంకు సాధిస్తా. ఎలాగైనా ఎంబీబీఎస్ పూర్తి చేసి, డాక్టర్‌నవుతా. పేదలకు ఉచిత వైద్యం అందించాలనేదే నా లక్ష్యం.

శిక్షణ బాగుంది..



– కే సాహిత్య, ఎంపీసీ, కన్నెపల్లి

ఉచిత ఎంసెట్ శిక్షణ బాగుంది. లెక్చరర్లు చక్కగా బోధిస్తున్నారు. ఎంసెట్ రాసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చెబుతున్నారు. ఈ ఉచిత కోచింగ్‌కు ఎంపిక కాకపోతే ప్రైవేట్ కోచింగ్‌కు వెళ్లేదాన్ని. తద్వారా మా తల్లితండ్రులపై భారం పడేది. కలెక్టర్ పుణ్యమా అని డబ్బు మిగిలింది. మంచి ర్యాంకు సాధించి తీరుతా.

అన్ని చోట్లా ఏర్పాటుచేయాలి..



– డీ స్వాతి, బైపీసీ సెకండియర్, దండేపల్లి

అన్ని పట్టణాల్లో, మండలకేంద్రాల్లో ఇలాంటి కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి. అధికారులందరూ ఈ దిశగా చర్యలు తీసుకోవాలి. తద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు మేలు జరుగుతుంది. ఇక్కడ ఇస్తున్న శిక్షణ ఎంతో బాగుంది. ఎలాగైనా ర్యాంకు సాధించి తీరుతాం. ఎలాగైనా ఎంబీబీఎస్ సీటు సాధించి, డాక్టర్‌నవుతా. ప్రభుత్వ వైద్యురాలిగా ఎంపికై, ప్రజలకు సేవ చేయాలని ఉంది.

వ్యాయామ విద్య..
అంతా మిథ్య!

- పాఠశాలల్లో పత్తాలేని ఆటలు
- కనిపించని మైదానాలు, క్రీడాపరికరాలు
- ఖాళీగా పీఈటీ పోస్టులు
- నష్టపోతున్న విద్యార్థులు



వాంకిడి పాఠశాలలో ఆడుకుంటున్న విద్యార్థులు

వాంకిడి, జనవరి 4 : ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. అందుకు క్రీడలే చక్కని మార్గం. ఆటల వల్ల విద్యార్థుల్లో శారీరక దారుఢ్యంతో పాటు మానసికోల్లాసం కలుగుతుంది. తద్వారా చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించగలరు. జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులకు బీజం పడేది కూడా పాఠశాలల్లోనే. కానీ క్షేత్ర స్థాయిలో పరిస్థితి దారుణంగా ఉంది. క్రీడలకు కనీస స్థానం లేకుండాపోయింది. పీఈటీలు, మైదానాలు, క్రీడాపరికరాల కొరత వేధిస్తున్నది. దీనికి అధికారులు, ప్రధానోపాధ్యాయుల నిర్లక్ష్యం తోడు కావడంతో పాఠశాలల్లో ఆటలు కనుమరుగైపోతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నా, సరైన ప్రోత్సాహంలేక వెలుగులోకి రాలేకపోతున్నారు.

సౌకర్యాల లేమి

ఒకటి నుంచి పదో తరగతి వరకు వ్యాయామ విద్యను తప్పనిసరి చేస్తూ వారానికి ఆరు పీరియడ్లు అమలయ్యేలా ప్రభుత్వం జీవో నెం. 63 జారీ చేసింది. కానీ ఈ జీవోను అమలు చేయాల్సిన అధికారులుమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 120 ఉన్నత పాఠశాలలు ఉండగా, ఇందులో 8 మంది పీడీలు, 20 పీఈటీలు మాత్రమే ఉన్నారు. ఇతర పోస్టులను భర్తీ చేయాలని ప్రతిపాదనలు పంపుతున్నా విద్యాశాఖ అధికారులు భర్తీకి చొరవ చూపడం లేదు.. దీంతో పాఠశాలల్లో క్రీడలు మరుగునపడుతున్నాయి. జిల్లాలో 50 శాతం పాఠశాలల్లో సౌకర్యాలు ఉన్నా సరైన మైదానాలు లేవు. మిగిలిన చోట్ల స్థలం ఉన్నా వాటిని ఉపయోగంలోకి తీసుకురావడానికి నిధుల సమస్య వెంటాడుతున్నది. మరికొన్ని పాఠశాలల్లో పీఈటీలు ఉన్నా క్రీడాసామగ్రి లేకపోవడంతో విద్యార్థులను ఆటలు అడించలేని పరిస్థితి ఉన్నది.

క్రీడాకారులకు ప్రోత్సాహం కరువు..

పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు క్రీడల్లో తగిన ప్రోత్సాహం లభించడంలేదు. పీఈటీలు ఉన్నా, మైదానాలు, నిధుల కొరత, క్రీడాసామాగ్రి అందుబాటులో లేకపోవడంతో ప్రతిభావంతులు వెలుగులోకి రావడం లేదు. కొందరు విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు, పీఈటీల సహకారంతో జిల్లా స్థాయి పోటీల్లో రాణిస్తున్నా రాష్ట్ర స్థాయికి వెళ్లేందుకు ఆర్థిక పరిస్థితులు సహకరించడం లేదు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి, సైన్స్ ప్రదర్శనలో ప్రతిభచూపిన విద్యార్థులకు సన్మానం చేస్తున్న అధికారులు క్రీడల్లో రాణిస్తున్న చిన్నారులను పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తుంది. ఏటా మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో క్రీడలు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారే తప్ప అంతకుమించి ఒక్క అడుగూ ముందుకు వేయడం లేదు.

జాతీయ దినోత్సవాలకే పరిమితం..

పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడాపోటీలు కేవలం 15 ఆగస్టు, 26 జనవరి లాంటి జాతీయ దినోత్సవాలకే పరిమితమవుతున్నాయి. ఆయా రోజుల్లో రెండు, మూడు రోజుల ముందు విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, తదితర క్రీడలు నిర్వహించి, ఆ తర్వాత ఆ సంగతే మరిచిపోతున్నారు.. ఉదయం నుంచి సాయంత్రం వరకు సబ్జెక్టుల వారీగా బోధిస్తున్నారే తప్ప కనీసం ఒక డ్రిల్ పీరియడ్ కూడా నిర్వహించడం లేదు. ఉన్న కొద్దిమంది పీఈటీలు కూడా దినమంతా ఖాళీగా ఉంటున్నారు.

ఆటలకు ఒక పీరియడ్ కేటాయించాలి

– వెంకటేశ్, పీడీ, వాంకిడి

పాఠశాలల్లో క్రీడలకు కచ్చితంగా ఒక పీరియడ్‌ను కేటాయించాలి. ప్రస్తుతం ఒక డ్రిల్ పీరియడ్ మాత్రమే ఉండడంతో పాఠశాలలో ఉన్న విద్యార్థులందరినీ ఆటలు ఆడిపించలేకపోతున్నాం. ఫిజికల్ ఎడ్యూకేషన్‌కు పీరియడ్ ఉంటే ఆటలు అడించే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం పాఠశాలల్లో వ్యాయామ, ఆరోగ్య విద్యకు ఒక్కో పిరియడ్ చొప్పున కేటాయిస్తే విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు పడుతాయి.

జ్ఞానాత్మక రంగానికి చెందనిది ఏది?

2012 లో అడిగిన ప్రశ్నలు

1. శూన్య పరికల్పనకు ఉదాహరణ
   1) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉంది
   2) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండే అకాశం అసలు లేదు
   3) నీటి లోతుకు పీడనానికి సంబంధం లేదు
   4) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండవచ్చు.
2. కిందివానిలో ప్రయోగాత్మక జ్ఞానానికి ఉదాహరణ కానిది
   1) సాపేక్ష సిద్ధాంతం
   2) న్యూటన్ గమన నియమం
   3) బాయిల్ నియమం 4) అర్కిమెడిస్ సూత్రం
3. 'ద్రవరూపంలో లభించే లోహం పాదరసం'- ఇది ఒక?
   1) సిద్ధాంతం 2) సత్యం
   3) సాధారణీకరణం 4) పరికల్పన
4) చంద్రుని చలనాన్ని వివరించే 27 నక్షత్రాల గురించి వివరించిన వేదం?
   1) రుగ్వేదం 2) యజుర్వేదం
   3) అధర్వణ వేదం 4) సామవేదం
5. π విలువను కచ్చితంగా లెక్కించడాన్ని తెలియ జేసిన శాస్త్రవేత్త?
   1) భాస్కరాచార్య 2) కోపర్నికస్
   3) ఆర్యభట్టు 4) అరిస్టాటిల్
6. ఏ నియమానికి ఐన్‌స్టీన్‌కు ప్రథమ నోబెల్ బహుమతి లభించింది?
   1) ద్రవ్యరాశి శక్తి సమతుల్యత
   2) రెలెటివిటి సిద్ధాంతం 3) ఫొటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్
   4) బ్రౌనియన్ నియమం
7. వినియోగదారునికి సౌఖ్యవంతమైన జీవనాన్ని అందించడానికి దోహదపడే విజ్ఞాన విలువ?
   1) ఔపయోగిక విలువ
   2) వృత్తి విలువ
   3) సౌందర్య విలువ
   4) ఉత్తేజాన్ని కలిగించే విలువ
8. సెక్స్‌టంట్ పరికరం పనిచేసే విధానాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు సహ సంబంధాన్ని అవలంభించగల పాఠ్య విషయాలు
   1) రసాయన శాస్త్రం, రేఖాగణితం
   2) భౌతిక శాస్త్రం, భూగోళ శాస్త్రం
   3) రసాయన శాస్త్రం, భూగోళశాస్త్రం
   4) భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం
9. విద్యార్థులు 'ప్రయోగానికి కావల్సిన పరికరాలు సమర్థంగా వాడగలిగారు'. వారిలో కింది ఏ నైపుణ్యం పెంపొందుతుంది?
   1) పరిశీలన 2) హస్తలాఘవ
   3) నివేదన 4) చిత్ర లేఖన
10. కిందివానిలో జ్ఞానాత్మక రంగానికి చెందనిది?
    1) విశ్లేషణ 2) సంశ్లేషణ
    3) అభిరుచి 4) వినియోగం
11. ఒక విద్యార్థి 'పీడనానికి, ఘణపరిమాణానికి మధ్యగల సంబంధం చూపే గ్రాఫ్‌ను వ్యాఖ్యానం చేయును' అనే ప్రవర్తన మార్పు కింది ఏ లక్షణానికి సంబంధించింది?
    1) జ్ఞానం 2) వినియోగం
    3) నైపుణ్యం 4) అవగాహన
12. 'లక్ష్యాల సాధన కంటే విద్యార్థుల భాగస్వామ్యం ముఖ్యం' అనే వాదాన్ని లేవదీసిన వారు?
    1) ల్యూటమ్ 2) జుకోసన్ 3) కెల్లి 4) సాకట్
13. ఈ కింది పద్ధతిలో విద్యార్థి స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడు.
    1) చారిత్రక పద్ధతి 2) ప్రయోగశాల పద్ధతి
    3) ప్రకల్పన పద్ధతి 4) సమస్యా పరిష్కార పద్ధతి
14. ఈ కింది పాఠంలో దేనిని వ్యక్తిగత ప్రయోగశాల పద్ధతి ద్వారా సమర్థంగా బోధించవచ్చు?
    1) నైట్రిక్ ఆమ్లం తయారు చేయుట
    2) ధ్వని రికార్డింగ్, పునరుత్పాదన
    3) సాపేక్ష సిద్ధాంతం
    4) కటకాల్లో ప్రతిబింబ లక్షణాలు
15. 'పాఠ్య విషయాన్ని విద్యార్థి తన సామర్థ్యానికి తగిన వేగంతో అభ్యసిస్తాడు అనేది కార్యక్రమయుత అభ్యసనానికి చెందిన ఈ కింది సూత్రం.
    1) క్రియాత్మక ప్రతిస్పందన సూత్రం
    2) తక్షణ పునశ్చరణ సూత్రం
    3) స్వీయగమన సూత్రం
    4) విద్యార్థి పరీక్షా సూత్రం
16. 'సూక్ష్మ బోధన తగ్గించిన బోధనా వ్యూహం'. కానీ దీనిలో ఈ కింది అంశం తగ్గించబడదు.
    1) లక్ష్యాత్మక పరిశీలన
    2) తరగతి కాలం
    3) పాఠ్యాంశ నిడివి
    4) తరగతి పరిమాణం
17. ఈ కిందివానిలో సమ్మిళిత కృత్యం కానిది
    1) సింహావలోకనం 2) ప్రదర్శన
    3) సామాన్యీకరణం 4) నియోజనం
18. ఈ కింది వానిలో ఒకటి పరోక్ష అనుభవం.
    1) విద్యార్థి ప్రదర్శనను పరిశీలించుట
    2) విద్యార్థి క్షేత్ర పర్యటనకు వెళ్లుట
    3) విద్యార్థి మ్యూజియాన్ని దర్శించుట
    4) విద్యార్థి దూరదర్శినిలో పాఠాన్ని చూడటం

టిఆర్‌టి - 2017

స్కూల్ అసిస్టెంట్ - ఫిజికల్ సైన్స్ మెథడాలజీ



19. త్రిమితీయ ఉపకరణములను తెరపై ప్రతిక్షేపించడానికి ఏ పరికరాన్ని వినియోగిస్తారు?
    1) ఎల్‌సిడి ప్రొజెక్టరు 2) స్లైడ్ ప్రొజెక్టరు
    3) ఫిల్మ్ ప్రొజెక్టరు 4) అపార దర్శక ప్రొజెక్టరు
20. కిందివాటిలో ఒకటి గ్రాఫిక్ ఉపకరణము
    1) పోస్టర్ 2) డయేరియా
    3) మాక్ ఆఫ్ 4) రికార్డింగ్
21. ఈ కింది వాటిలో ఏ బోధనోపకరణం విద్యార్థి దృష్టిని ఆకట్టుకోవడంలో ఎక్కువ ఫలవంతంగా ఉంటుంది.
    1) చార్ట్ 2) చిత్రం
    3) నిజవస్తువు 4) నమూనా
22. ఈ కిందివానిలో ఏ ప్రయోగశాల రిజిష్టరులో విద్యార్థి సంతకం తప్పనిసరి?
    1) ఆర్డరు రిజిష్టరు 2) రిక్వయిర్‌మెంట్ రిజిష్టరు
    3) స్టాక్ రిజిష్టరు 4) ఇష్యూ రిజిష్టరు
23. ఒక విద్యార్థి ప్రమాదవశాత్తు గాఢ ఆమ్లము తాగినట్లయితే అధిక నీటితో పాటు అతనికి ఇవ్వాల్సిన ద్రావణం?
    1) నిమ్మరసం 2) మిల్క్ ఆఫ్ మెగ్నీషియా
    3) సోడియం బైకార్బోనేట్ 4) సోడియం క్లోరైడ్
24. రెండు దండయాస్కాంతాలు, ఇనుప రజను, సిల్క్ దారం ఉపయోగించి ఈ కింది భావనను ప్రదర్శించలేము
    1) విద్యుదయస్కాంతం 2) దిగ్దర్శక ధర్మం
    3) అయస్కాంత ధృవాల నియమం
    4) అయస్కాంత బలరేఖలు
25. పాఠశాల తన విద్యా లక్ష్యాలు సాధించడానికి విద్యార్థి నిర్వహించే కార్యకలాపాల సమాహార రూపమే పాఠ్య ప్రణాళిక అని ఎవరు అన్నారు?
    1) కన్నింగ్ హోమ్ 2) సామ్యూల్
    3) క్రో అండ్ క్రో 4) అల్బెర్టి అండ్ అల్బెర్టి
26. మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను భద్రపరిచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా సూత్రం?
    1) సమైక్యతా సూత్రం 2) కలిపి ఉంచే సూత్రం
    3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం
27. సైన్స్ పాఠంలోని ప్రదర్శన వస్తువులను మూల్యాంకనం చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి వారి నియమావళి ప్రకారం ఈ కింది అంశానికి ఎక్కువ మార్కులు ఇచ్చారు.
    1) శాస్త్రీయ పద్ధతి 2) నవీన కల్పనా శక్తి
    3) క్షుణత 4) సాంకేతిక నైపుణ్యం
28. సెకండరీ విద్యార్థుల కోసం కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ ప్రచురించే మాసపత్రిక?
    1) యుణికా 2) శాస్త్ర కేరళం
    3) శాస్త్రగతి 4) పరిషత్ వార్త
29. రసాయన సమీకరణాలు రాయడం, గణించడంలో విద్యార్థులకు గల ప్రత్యేక అడ్డంకులను కనుగొనటానికి ఈ కింది మూల్యాంకనాన్ని వాడతారు?
    1) రూపన 2) సంకలన
    3) సమస్య నిర్ధారణ 4) స్థాన నిర్ధిష్టత
30. ఈ కిందివానిలో ఒకటి సరైన సమాధానాన్ని ఎంపిక చేసే రకం కాదు
    1) తప్పు ఒప్పు సమాధాన ప్రశ్నలు
    2) జతపరిచే ప్రశ్నలు 3) ఖాళీలను పూరించే ప్రశ్న
    4) బహుళైచ్ఛిక ప్రశ్నలు
31. పరిపుచ్ఛ నిర్వహించే వారు కొన్ని ప్రశ్నలను అడిగి వాటి స్పందనలను స్వయంగా కింది ఏ ఎంక్వయిరీ ఫారమ్‌లో నింపుతారు
    1) ప్రశ్నావళి 2) షెడ్యూల్
    3) చెక్‌లిస్ట్ 4) ఏదీకాదు
32. ఖాళీలను పూరించే ప్రశ్నలకు రాసే సరైన విధానం?
    1) బయోగ్యాస్---------శక్తి వనరు
    2) ------------తరగని శక్తి వనరు
    3) -----------గ్యాస్------శక్తి------
    4) -------గ్యాస్ తరగని-------

2014లో అడిగిన ప్రశ్నలు

33. ఎల్లప్పుడూ ఒక నిజమైన ప్రవచనము శాస్త్రీయ భావనను న్యాయపర్చే పాత్ర పాటిస్తుంది
    1) అవి విశ్వజనీనమైన నిత్య సత్యాలు
    2) అవి లక్ష్యాత్మకతను కలిగి ఉండవు
    3) వాటి హద్దు మీరకుండా స్థాపించిన సత్యాలకు లోబడి ఉంటాయి
    4) కాలగమనంలో మార్పులు చెందవు
34. సూర్య చంద్ర క్యాలెండరును రూపొందించిన ఖగోళ శాస్త్రవేత్తలు ఏ దేశస్థులు
    1) గ్రీసు 2) ఈజిప్టు
    3) ఇంగ్లాండ్ 4) ఇండియా
35. 'జ్ఞానం మరింత జ్ఞాన సముపార్జన కోసం' అనే భావాన్ని సాధించడానికి ప్రధానంగా ఉపయోగపడే విలువ?
    1) నైతిక 2) బౌద్ధిక
    3) సాంస్కృతిక
    4) వృత్తిపరమైన



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

36. 'విలువల వర్గీకరణ అంత సంతృప్తికరంగా లేదు' అని బ్లూమ్ విద్యాలక్ష్యాల వర్గీకరణను విమర్శించిన వారు?
    1) సాకెట్ 2) జాక్సన్
    3) ల్యూటన్ 4) ఆర్నెల్
37. 'కంపించే ప్రతి వస్తువు ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది' అనే భావనాభ్యసనంలో అభివృద్ధి అయ్యే ముఖ్య స్పష్టీకరణ
    1) సాధారణీకరించును
    2) సరైన ప్రయోగ విధానం సూచించును
    3) కారణాలు తెలుపును 4) ప్రాగుక్తీకరించును
38. విద్యార్థులు వివిధ రకాల దారాల మందాలను కనుగొనడానికి చేసే ప్రాజెక్టు?
    1) అధ్యయన 2) అన్వేషణ
    3) పరిశీలన 4) సృజనాత్మకత
39. రెండు వేర్వేరు పదార్థాలతో తయారు చేసిన రెండు ఏకరీతి కాఫీ కప్పుల్లో ఉష్ణ నిల్వ ధర్మాన్ని పోల్చే ప్రయోగం రకం?
    1) ఉదాహరణ 2) ఉత్పాదన3) పరిమాణాత్మక ఫలితాలు కనుగొనడం 4) నిరూపణ
40. అనుకూల శాబ్దిక పునర్బలనం ఎంపిక చేయండి
    1) తల ఊపడం 2) ముఖ కవళికలు మార్చడం
    3) బహుమానం
    4) మాటల ద్వారా ప్రశంసించడం
41. కిందివానిలో అధ్యయన పర్యటనల కన్నా మూర్త అనుభవాన్ని ఇచ్చేవి?
    1) ప్రదర్శనలు 2) నాటకీకరణాలు
    3) టీవీ కార్యక్రమాలు 4) నిశ్చల చిత్రాలు

సమాధానాలు

1) 3	10) 3	19) 1	28) 2	37) 1
2) 1	11) 4	20) 1	29) 3	38) 3
3) 2	12) 2	21) 3	30) 3	39) 4
4) 2	13) 1	22) 4	31) 3	40) 4
5) 3	14) 4	23) 2	32) 1	41) 2
6) 3	15) 3	24) 1	33) 3	
7) 1	16) 1	25) 4	34) 2	
8) 2	17) 2	26) 3	35) 2	
9) 2	18) 4	27) 1	36) 4	

అడ్మిషన్స్



వామ్నికామ్

పుణెలోని వైకుంఠ మెహతా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్(వామ్నికామ్) పీజీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

పీజీ డిప్లొమా కోర్సు - అగ్రి బిజినెస్ & మేనేజ్‌మెంట్

అర్హత: డిగ్రీ. క్యాట్/మ్యాట్/గ్జాట్/సీమ్యాట్/ఎటిఎంఎ ఉత్తీర్ణత. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా

దరఖాస్తు ఫీజు: రూ.500

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 మార్చి 31

వెబ్‌సైట్: https://vamnicom.gov.in/content/post-graduatediplomamanagement

షిప్పింగ్ కార్పొరేషన్

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి అవివాహితుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

సీట్ల సంఖ్య: 40. **అర్హత:** బిఇ, బిటెక్(మెకానికల్)

వయోపరిమితి: 28 సంవత్సరాలు

ఎంపిక: ఆన్‌లైన్ రాత పరీక్ష

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 జనవరి 20

హార్డ్‌కాపీల సమర్పణకు చివరి తేదీ: 2018 జనవరి 23

రాత పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4

వెబ్‌సైట్: http://www.shipindia.com/careers/fleet-personnel.aspx

ఎన్‌పిటిఐ

నైవేలీలోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ)లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సు

అర్హత: బిఇ(మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ప్రొడక్షన్/కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్)

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా

చివరి తేదీ: 2018 జనవరి 19

చిరునామా: The Director / Head of Institute National Power Training Institute, Southern Region, Block-14 Neyveli- 607 803, Tamilnadu.

What is Merchant Payment Limit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **'PSB Manthan' is relating to which of the following?**
a) Milk churning
b) Discussions about banks, and their competencies, opportunities to buy or swap loan assets etc. c) Sea Churning
d) Doubts clarification e) None of these

2. **Who are advised to strengthen 'cluster based lending'?**
a) insurance companies b) Banks
c) mutual funds d) NBFCs
e) None of these

3. **Which is called as (Pure) commodity money economy?**
a) where money consists of gold or silver or oxen b) Paper Notes
c) Promissory Notes d) Shares
e) Debentures

4. **'Credit-money economy' consists which of the following?**
a) negotiable debt certificates
b) promises to pay of financial intermediaries which are convertible only in the sense that they can be exchanged into other forms of debt
c) Both (a) and (b) d) Currency Notes
e) None of these

5. **Direct Benefit Transfer (DBT) is Government's major reform initiative to re-engineer the existing delivery processes, ensuring better and timely delivery of benefits using Information & Communication Technology (ICT).DBT focuses on which of the following?**
a) better targeting of beneficiary
b) timely disbursal of benefits
c) curbing of pilferage by de-duplication
d) elimination of ghost beneficiaries etc.
e) All the above

6. **What is the mandatory information required to make an RTGS & NEFT payment?**
a) Amount to be remitted.
b) Remitting customer's account number which is to be debited
c) Name of the beneficiary bank.;Name of the beneficiary.
d) Account number of the beneficiary; Sender to receiver information, if any&IFSC code of the destination bank branch e) All the above

7. **What is Merchant Payment Limit (MPL)?**
a) Merchant Payment Limit is merely a pre-authorization of payment limit where the Corporate can set a limit by pre-approving it for the purpose making payment to any Merchant (Utility bills/taxes) in a single session.
b) Actual payment can take place only if sufficient balance is available in the account. c) Both (a) and (b)
d) Payment to insurance companies
e) None of these

8. **Who are the whole-time members In SEBI?**
a) MadhabiPuriBuch b) G.Mahalingam
c) Sanjeev Kaushik d) All the above
e) None of these

9. **What is the role of Insolvency and Bankruptcy Code (IBC) in the present scenario?**
a) Encourage loans
b) to remove delays in the resolution process
c) promoting advertisements
d) encouraging industrialists
e) None of these

10. **Recenlty Central Government has released the much-required equity capital for which PSBs?**
a) BOI : Rs.2,257 Cr b) BoM : Rs.650 Cr
c) DB: Rs.243 Cr.
d) IDBI Bank: Rs.2729 Cr
e) All the above

11. **Banks are mandated to maintain how much Capital Adequacy Ratio (CAR) (plus a capital conservation buffer 2.5 %)?**
a) 9% b) 5% c) 4%
d) 3% e) 2 %

BANK PO/ CLERKS EXAM SPECIAL

12. **Recently RBI only sold Rs.4,000 Crore bonds and cancelled how much worth bonds?**
a) Rs.11,000 crores (i.e., Rs.3,000 crores in bonds due in 2022, Rs.8,000 crores in bonds due in 2031)
b) Rs.20,000 Crores c) Rs.15,000 Crores
d) Rs.25,000 Crores e) None of these

13. **Which of the following are called as paper - based instruments?**
a) Cheque b) Draft c) Both (a) and (b)
d)Share certificates e) None of these

14. **In India, the payment and settlement systems are regulated by which act?**
a) Banking Regulation Act, 1949
b) Payment and Settlement Systems Act, 2007
c) RBI Act,1934 d) ID Act
e) None of these

15. **Pre-paid payment instruments can be issued in which form?**
a) Smart card b) Magnetic stripe card
c) internet accounts d) internet wallets
e) All the above

16. **In the government securities market, which are introduced?**
a) zero coupon bonds
b) floating rate bonds
c) capital index bonds
d) All the above e) None of these

17. **Who brought out its 'Bankers' Fair Practice' code in June 2004?**
a) IRDAI
b) Indian Banks' Association (IBA)
c) PFRDA d) SEBI e) None of these

18. **Which of the following are credit information companies?**
a) CIBIL
b) Experian Credit Information Company (India) Pvt. Ltd.
c) Equifax Credit Information Services Pvt. Ltd.
d) High Mark Credit Information Company Ltd. e) All the above

19. **What is 'Credit Score'?**
a) It is a number statistically generated which indicates credit worthiness of an individual .
b) It indicates the probability that a person will be able to repay or not a debt extended to him / her on credit.
c) Both (a) & (b) d) Loan limit
e) None of these

20. **When Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act was, originally, enacted in India?**
a) 2000 b) 2002 c) 1999 d) 2006
e) None of these

21. **'Acquisition' of a company is also called as what?**
a) merger b) take over of a company
c) amalgamation d) strategic alliance
e) None of these

22. **How many types of mergers (of companies) are there?**
a) horizontal mergers
b) vertical mergers c) extension mergers
d) conglomerate mergers
e) All the above 4 types

23. **Tier- I capital of a bank consists which of the following?**
a) paid-up equity capital
b) issued and fully paid ordinary shares/



common stock and perpetual non-cumulative preference shares and disclosed reserves
c) authorized capital d) All the above
e) None of these

24. **How may pillars are there in the 'Basel II based Framework '?**
a) 4 b) 2 c) 3 d) 1
e) None of these

25. **Who released 'Basel III : A global regulatory framework for more resilient banks and banking systems (also known as Basel III : capital regulations) in December, 2010?**
a) WB b) Basel Committee on Banking Supervision(BCBS)
c) IMF d) ADB e) OECD

26. **What are the aims / objectives of the Basel III?**
a) Improve the banking sector's ability to absorb shocks arising from financial and economic stress, whenever the source.
b) Improve risk management and governance
c) Strengthen banks' transparency
d) All the above
e) None of these

27. **Tier - 2 capital includes which of the following?**
a) Undisclosed reserves
b) Revaluation reserves
c) General provisions/ general loan - loss reserves
d) Hybrid(debt/equity) capital instruments
e) All the above

28. **'Subordinated term debt' includes which of the following?**
a) conventional b) unsecured
c) subordinated debt capital instruments
d) All the above e) None of these

29. **'Guarantees' can be broadly classified into how manytypes?**
a) Performance guarantees
b) Deferred Payment guarantees
c) Financial Guarantees
d) All the above 3 types
e) None of these

30. **A mutual fund is set up in the form of _______ .**
a) a trust
b) a company incorporated under the Indian Companies Act
c) By an Act of parliament
d) partnership e) None of these

31. **Apart from its sponsors, a mutual fund will have which of the following?**
a) trustees
b) Asset Management company
c) custodian
d) All the above e) None of these

32. **What is the main function of an Asset Management Company (AMC)?**
a) hold the securities of various schemes
b) manage the funds by making investments in various types of securities
c) hold its property for the benefit of the unit holders
d) All the above e) None of these

33. **NAV is required to be disclosed by the mutual fund on which basis?**
a) once in 5 years
b) once in 15 years
c) depending on the type of scheme
d) for every 10 years e) None of these

34. **The aim of 'balanced funds' is to provide _______**
a) growth (capital appreciation)
b) regular income
c) both'growth and regular income'
d) lumpsum income e) None of these

35. **How many 'bancassurance models' are there?**
a) corporate agency model or distribution alliance model
b) Joint venture model
c) Merger between a bank and an insurer
d) Build or buy own insurance operation
e) All the above

Praturi Potayya Sarma

Answers

1) b	8) d	15) e	22) e	29) d
2) b	9) b	16) d	23) b	30) a
3) a	10) e	17) b	24) c	31) d
4) c	11) a	18) e	25) b	32) b
5) e	12) a	19) c	26) d	33) c
6) e	13) c	20) b	27) e	34) c
7) c	14) b	21) b	28) d	35) e

7న 'టైమ్' మోడల్ ఎంసెట్

పోటీ పరీక్షల ప్రముఖ కోచింగ్ సంస్థ 'టైమ్'.. ఎంసెట్‌కు సిద్ధమవుతున్న వారికోసం ఈ నెల 7న హైదరాబాద్‌లో ఉచిత ఆన్‌లైన్ మోడల్ ఎగ్జామ్‌ను నిర్వహించనున్నది. ఈ ఏడాది నుంచి తెలంగాణ ఎంసెట్ కూడా ఆన్‌లైన్‌లో నిర్వహించనున్న విషయం తెలిసిందే. అదే విధంగా విద్యార్థులు ఈ నెల 8న 'టైమ్' వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ మాక్ టెస్టులు కూడా ప్రాక్టీస్ చేసుకోవచ్చు. త్వరలో TIME4EAMCET పేరుతో ఒక మొబైల్ యాప్‌ను టైమ్ ప్రారంభించనుంది. ఆన్‌లైన్ మోడల్ ఎంసెట్‌ను రాయాలనుకునే వారు కింద ఇచ్చిన వెబ్ సైట్ లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.
వెబ్‌సైట్: https://www.time4education.com/local/articlecms/page.php?id=1319

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.బఠానీ

2. PEAS

3. मटर



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. hoscol ▶..............
2. mptele ▶..............
3. lyeolw ▶..............
4. inbraow ▶..............
5. lihodya ▶..............

పద్యం

మిరపగింజచూడ మీద నల్లగనుండు
కొరికిచూడ లోనజురుకు మనును
సజ్జనులగువారి సారమిట్లుండురా!
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : మిరపకాయ నల్లగా ఉన్నా కొరికితే ఎంత కారంగా ఉంటుందో సజ్జనుల ప్రభావం అలాగే ఉంటుంది. దుర్జనులను మార్చే శక్తి వారికి ఉంటుంది.



ఒరటిల్వే ఎజేహ్లోంగ వానే... దక్షిణాఫ్రికాకు చెందిన ఈ బుడతడి వయసు ఐదేళ్లు. ఇతను ప్రపంచంలోనే అతి చిన్న క్లబ్ డీజేగా చరిత్ర సృష్టించాడు. ఏదో పేరుకు కాదు, అతని బుజ్జి చేతుల్లో డీజే చరిత్రలోని పలు రికార్డులు బద్దలవుతున్నాయి.

డీజే బుడతడు!

ఒరటిల్వే(డీజేఆర్చ్‌జూనియర్)ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా గుర్తింపు పొందాడు అతనికి చిన్నతనంలో అతని తండ్రి ఆడుకోవటానికి ఐపాడ్ మిని ఇచ్చాడు. అందులో ఉన్న డీజే యాప్‌లతో ఆడుకోవటం ప్రారంభించాడు. క్రమంక్రమంగా అతనికి డీజే నైపుణ్యాలు అలా చిన్నతనంలోనే అలవాటయ్యాయి. ఆ తరువాత క్లబ్‌ల్లో నేరుగా వేదికలపైనే డీజేను ప్రాక్టీసు చేయటం ప్రారంభించాడు. అలా మూడేళ్ల వయసులోనే పోటీల్లో పాల్గొని పలు బహుమతులు సాధించాడు. అతనికి ప్రేక్షకుల గుంపులు ముందు డీజే ప్రదర్శన చేయటం అంటే చాలా ఇష్టం. కేవలం డీజేగా మాత్రమే కాదు తనదైన స్టైల్స్‌తోనూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాడు. జొహన్నెస్‌బర్గ్‌లోని ఓ బార్‌లో గంటసేపు డీజేగా ప్రదర్శన కొనసాగించి ప్రపంచంలోనే అతి చిన్న వయుస్సు డీజేగా ఘనతను సాధించాడు. ఇంతకు ముందు ఈ రికార్డు జపాన్ బాలుడు ఆరేళ్ల బాలుడు త్సుకి మొరిటా పేరు మీద ఉంది. ఒరటిల్వే తండ్రి అతని గొప్పతనానికి మురిసిపోతున్నాడు.






సూక్తి

అద్దమే నా మంచి మిత్రుడు. ఎందుకంటే నేను ఏడ్చినప్పుడు అది తిరిగి నవ్వదు కనుక!!

\- చార్లీ చాప్లిన్






చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



నోరు తిరుగుతోందా?

I Have got a date at a quarter to eight, i will see you at the gate, so don't be late.



పొడుపు కథ

దాస్తే పిడికిలిలో దాగుతుంది....
తీస్తే ఇల్లంతా జారుతుంది.

సామెత

అందరికీ
శకునం చెప్పే
బల్లి తాను
పోయి కుడితిలో
పడ్డట్టు!

అవునా?

నాలుకపై సుమారు 9వేల రుచి గ్రంథులుంటాయి.

జవాబులు


జంబ్లింగ్‌వర్డ్స్:1. school 2. temple 3. yellow 4. rainbow 5. holiday పొడుపుకథ : దీపం వెలుగు జనరల్ నాలెడ్జ్ : న్యూయార్క్, నీడను గుర్తించండి:4

జనరల్ నాలెడ్జ్

ఐక్యరాజ్యసమితి ప్రధాన కేంద్ర ఎక్కడ ఉంది?

నీడను గుర్తించండి





నేడే బ్రహ్మాండమైన విడుదల



వెంకటాద్రి

70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.30AM

BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.30PM

అంజలి - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15

సప్న 35 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ 2.30,6.00,9.00

వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

వెంకటరమణ - వరంగల్
రాజా డీలక్స్ - కరీంనగర్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - నల్గొండ
గణేష్ - ఆదిలాబాద్
రంగ 70 - వనపర్తి
మహేశ్వరి - నారాయణపేట
నవరంగ్ - గద్వాల్
భువనేశ్వరి - ఐజ
శ్రీదేవి 70 - కొత్తకోట
వెంకటేశ్వర - తొర్రూర్

అశోక 70 - కల్వకుర్తి
శాంతి 70 - మరిపెడ
వెంకటరమణ - జడ్చర్ల
వెంకటేశ్వర - తిరుమలగిరి
సాయికృష్ణ - పరిగి
శ్రీదేవి 70 ఎ/సి - చెర్ల
సంతోష్ - రామాయంపేట
శివరామకృష్ణ - వేములవాడ
మహేశ్వరి - రాయ్‌కల్

శ్రీనివాస - కడ్తాల్
సందీప్ - కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
రాఘవేంద్ర - మక్తల్
బాలాజి - సిద్దిపేట
వెంకటేశ్వర - తూప్రాన్
సాయిబాబా - షాద్‌నగర్
కృష్ణ కళామందిర్ - చర్ల
బృందావన్ - ఆర్మూర్

SARTHAK MOVIES



లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 6.30,9.45

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

ASIAN - 4.20PM
ASIAN - 1.30PM
Cine Planet - 1.30PM
Cinetown - 9.15PM
ASIAN - 4.35,10.30
ASIAN ఎ/సి - 2.15PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస - ఉప్పల్ 2.00,6.00,9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

ASIAN ENTERPRISES RELEASE

విజయవంతమైన 3వ వారం



సుదర్శన్

35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00 | ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 | సంగీత్ - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

PRASADS 10.15,1.00,3.45,6.30,8.30,11.00
PVR 10.45,1.50,7.35,10.40
PVR బంజారాహిల్స్ 10.45,7.45,11.00
PVR 10.35,4.25,7.45,10.50
PVR 10.05,1.10,4.50,7.55,11.00
INOX కాచిగూడ - 1.15,4.15,7.20
INOX బంజారాహిల్స్-4.25,7.15,10.30

Cinemax అమీర్‌పేట్ - 1.30,7.45,10.45
Cinemax శామీర్‌పేట్ - 10.00,4.15,10.30
Cine Planet కొంపల్లి - 1.25,7.25,10.10
Cinépolis 10.15,1.15,7.10,10.10
Cinépolis 10.15,1.15,7.15,10.15
Cinépolis అత్తాపూర్ - 10.00,1.00,9.30
TIVOLI సికింద్రాబాద్ 4.00,7.30

దిల్‌సుఖ్‌నగర్- 1.15,8.00,10.45
ఎ/సి - 11.00,6.00,9.15
ASIAN - 10.40,1.40,7.20,10.30
ASIAN - 10.30,4.40,7.20,10.30
CINEPRIDE - 11.30,2.30,6.30,9.30
ASIAN అత్తాపూర్ - 10.40,4.50,7.20
ASIAN RADHIKA 10.30,1.40,7.20,10.30

ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 11.15,6.15
Cinetown సినీటౌన్ - 11.00,6.00,9.15
MULTIPLEX ఎల్.బినగర్ - 1.50,7.30,10.20
ASIAN SHAH SHAHENSHAH చింతల్ - 11.15,6.15
ASIAN హన్మకొండ 1.25,7.05,10.15
GEETHA ASIAN నిజామాబాద్ 1.20,4.20,7.15,10.10
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15

సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
గెలాక్సీ 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
SVసినీపార్క్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,9.00
గణేష్ - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
విమల్ 70 - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
అంబ ఎ/సి - మెహిదీపట్నం 11.15,2.15,6.15,9.15
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | దేవి ఎ/సి - జనగాం | రామకృష్ణ - షాద్‌నగర్ | నటరాజ్ - నల్గొండ

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
అశోక - హన్మకొండ
సన్ సినిమా - కమలాపురం

ప్రారంభ చిత్రం

లక్ష్మీ - మహబూబాబాద్
భవాని - ఖాజీపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మీ - మర్రిపెడ
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం

ఖమ్మం
వినోద - ఖమ్మం
దుర్గా - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం

సాయి బాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయిసుమన్ - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
శ్రీదుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మీ - మెట్‌పల్లి
లక్ష్మీ ఎ/సి - కోరుట్ల

అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
వెంకటేశ్వర - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్

నిజామాబాద్
విజయ - నిజామాబాద్
ప్రియా - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
మహేశ్వరి - బాన్సువాడ
మెహరంగా - పసర

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్

బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
శివసాయి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకటరమణ - మక్తాల్
లక్ష్మీ ఎ/సి - కోస్గి
రాఘవేంద్ర - దేవరకద్ర

నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
2K Projectionతో ప్రారంభం

కిషోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
భద్రాద్రి - భువనగిరి

వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
మల్లీశ్వరి - తిరుమలగిరి
లక్ష్మీ - యాదగిరిగుట్ట

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల - సిసి నస్పూర్

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామా - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి

మల్లేశ్వరి -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శ్రీనివాస - దుబ్బాక

రంగారెడ్డి
సినిమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర ఎ/సి - తాండూర్
శారదా ఎ/సి - పరిగి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి

బెల్ట్‌షాపులను ఎత్తివేయాలని వినతి


ఎక్సైజ్ సీఐకి వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

రామకృష్ణాపూర్, జనవరి 4: పట్టణంలో ఉన్న బెల్ట్‌షాపులను ఎత్తివేయాలని కోరుతూ గురువారం సీపీఐ నాయకులు ఎక్సైజ్ సీఐకి వినతి పత్రం అందజేశారు. బెల్ట్‌షాపులతో మహిళలు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వీటిని వెంటనే తొలగించాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఐ నాయకులు బానుదాస్, ఇప్పకాయల లింగయ్య, పట్టణ, మండల కార్యదర్శులు మిట్టపల్లి శ్రీనివాస్, లక్ష్మణ్ ఉన్నారు.

ఆటో, ద్విచక్ర వాహనం ఢీ: ఇద్దరికి గాయాలు

బెజ్జూరు, జనవరి 4: బెజ్జూరు-సల్గుపల్లి గ్రామాల మధ్య గురువారం రాత్రి ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. సల్గుపల్లిలో నిర్వహించే వారసంత నుంచి ఏపి01టీబీ 0300 అనే నెంబరు గల ఆటో బెజ్జూరు వైపు వస్తుండగా, ఏపి 01ఎఫ్ 8268 అనే నెంబరు గల ద్విచక్ర వాహనంపై కమ్మర్గాం గ్రామానికి చెందిన పోర్తెట్టి సాయికుమార్ ఇంటికి వెళ్తున్న క్రమంలో సల్గుపల్లి సమీపంలోని పెట్రోల్ బంక్ వద్ద ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న నాగులువాయి గ్రామానికి చెందిన వడాయి విటో భా కాలుకు తీవ్ర గాయాలయ్యాయి, ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సాయికుమార్ తలకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్సై శివప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకొని చికిత్స నిమిత్తం ప్రాథమిక ఆరోగ్యానికి కేంద్రానికి తరలించారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 4: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని శ్రీ రామకృష్ణ సేవా సమీతి, ఆదిలాబాద్ వారి ఆధ్వర్యంలో ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు గురువారం జన్కాపూర్ ఉన్నత పాఠశాలలో బహుమతులు ప్రదానం చేశారు. తిరుమల ప్రథమ, కిరణ్ ద్వితీయ, సాయిశృతి తృతీయలు గెలుపొందారు. వీరికి నోడల్ అధికారి జబ్బార్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కోరెడ్డి లెనిన్, సభ్యులు హన్మండ్లు, ఉపాధ్యాయులు సుదర్శన్, కృష్ణ, విష్ణు, ప్రవీణ్, వాసుదేవరావు, శ్రీనివాస్, ప్రబోద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

ఆసిఫాబాద్, జనవరి 4: అంధుల జీవితాల్లో వెలుగులు ప్రసాదించిన ప్రఖ్యాత దార్శనికుడు లూయిస్ బ్రెయిలీ 209వ జయంతిని పురస్కరించుకుని గురువారం జిల్లా కేంద్రంలోని డీడబ్ల్యూవో కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డీడబ్ల్యూవో సావిత్రి మాట్లాడుతూ ప్రపంచంలోనే అంధుల కోసం ప్రత్యేక లిపిని ఆవిష్కరించి అంధులకు బ్రెయిలీ మార్గదర్శకంగా నిలిచాడని కొనియాడారు. బాహ్య నేత్రాలు లేని అంధులకు మనోనేత్రంతో ప్రపంచాన్ని చూసే భాగ్యాన్ని కలిగించిన మహానీయుడన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ వికలాంగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఇస్లాంబీన్ హసన్, శంకర్, దివ్యాంగులు శిరీష, నారాయణ, శ్రీనివాస్, రాజయ్య పాల్గొన్నారు.

ఓరియంట్‌లో కార్మికుల ఆందోళన

కాసిపేట, జనవరి 4: దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీలో కాంట్రాక్ట్ కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని గురువారం కంపెనీ గేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఓరియంట్ సిమెంట్ ఆల్ కాంట్రాక్ట్ మల్టిపుల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు అన్నం కుమార్ మాట్లాడుతూ ఆరేళ్ల క్రితం ఓరియంట్ సిమెంట్ కంపెనీలో కాంట్రాక్ట్ యూనియన్ అధ్యక్షుడిగా రాములు నాయక్ స్వతంత్రంగా ప్రకటించుకున్నాడు. కానీ కార్మికులు మాత్రం ఆయనను అధ్యక్షుడిగా అంగీకరించడం లేదన్నారు. ఆరేళ్ల కాలంలో కాంట్రాక్ట్ కార్మికులకు ఆయన చేసిందేమీలేదని ఆరోపించారు. కంపెనీలో ప్రమాదవశాత్తు నలుగురు కార్మికులు మృతి చెందితే ఒక్క రోజు కూడా కార్మికుల కుటుంబాలను పలకరించిన పాపనపోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కాంట్రాక్ట్ కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్‌మోల్ నమోదును వేగవంతం చేయాలి

● జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ జ్యోతి

మంచిర్యాల టౌన్, జనవరి 4: జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఉప కేంద్రాల్లోని ఏఎన్‌ఎంలకు ఇచ్చిన ట్యాబ్‌లలో అన్‌మోల్ (డేటా) నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా ఉప వైద్యాధికారిణి డాక్టర్ ఏ జ్యోతి అన్నారు. జిల్లాలోని స్త్రీ, పురుష ఆరోగ్య పర్యవేక్షకులకు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలోని ఏఎన్‌ఎంలు అందిస్తున్న మాతా శిశు సంరక్షణ సేవలను ఎప్పటికప్పుడు అన్‌మోల్ యాప్‌లో నమోదు చేసేలా క్షేత్రస్థాయి ఆరోగ్య సిబ్బందిని పురమాయించాలని ఆదేశించారు. హెచ్‌ఎంఐఎస్ నివేదికలో తప్పులు దొర్లకుండా పరిశీలించాలని అన్నారు. అదేవిధంగా ఈ నెల 28, మార్చి 11న చేపట్టనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో 0 నుంచి 5 సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేలా పకడ్బందీ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మలేరియా అధికారిణి డాక్టర్ విజయ పూర్ణిమ, డెమో వెంకట్రామ నర్సయ్య, ఎస్‌ఓ వెంకటేశ్వర్లు, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కాకిరాల వెంకటేశ్వర్లు, డీపీఎంఓ మధుసూధన్‌రెడ్డి, సబ్ యూనిట్ అధికారి తొగరు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

● దండేపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన

దండేపల్లి జనవరి 4: ఆదివాసీ గిరిజనుల హక్కులను కాపాడాలని, ఎస్టీ జాబితా నుంచి లంబాడాలను తొలగించాలని ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు డిమాండ్. దండేపల్లి మండలం వివిధ గ్రామాల చెందిన గిరిజన సంఘాల నాయకులు గురువారం దండేపల్లి అంబెద్కర్ విగ్రహం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. కార్యలయం ఎదుట గిరిజనులు ఆందోళన చేసి తహసీల్దార్ దుత్తు ప్రసాద్‌రావును కలిసి పలు డిమాండ్‌తో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాల జారీలో గెజిట్‌ను అనుసరించి రెవెన్యూ అధికారులు సవరించాలని కోరారు. లంబాడిలు, మిగిత కులాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పాలక ప్రభుత్వం, అధికారులు స్పందించి తమకు తగ్గిన న్యాయం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఆదివాసి సంఘం నాయకులు పెంద్రం రాముపటేల్, ఆడాయి కాంతరావు, సిడాం దముపటేల్, కుడిమేత సోము, సర్పంచు లింగారావు, తత్ర అర్జున్, పెంద్రం శ్రీనివాస్, బుద్ది చిన్నయ్య, మాడావి హన్మంతు తదితరులు ఉన్నారు.

విద్యతో అన్నీ సాధించవచ్చు

సిర్పూరు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



ఉచిత మెటీరియల్‌ను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కోనప్ప

కాగజ్‌నగర్, జనవరి 4 : విద్యతోనే అన్నీ సాధించవచ్చని సిర్పూరు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. బుధవారం స్థానిక కోనేరు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో టీఆర్టీ అభ్యర్థులకు ఉచిత మెటీరియల్ పంపిణీ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యతోనే అన్నింటా రాణించవచ్చన్నారు. సిర్పూరు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ కళాశాలల్లో విద్యాశాతం పెరిగిందన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుకునే విద్యార్థులకు సమయం వృథా కాకుండా ఉండేందుకు ఆయా కళాశాలల్లోనే నేరుగా ఉచితంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. దీంతో ఈప్రాంతం 94శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్టు తెలిపారు. అలాగే ఆంగ్లంలో కూడా వెనుకబడి ఉన్నారని కొంత మంది ఉపాధ్యాయులు సమాచారం ఇవ్వటంతో వారందరికి ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీషు పుస్తకాలను పంపిణీ చేసినట్టు తెలిపారు. మూడేళ్ల క్రితం కూడా పోలీసు శాఖలో రిక్రూట్ అయిన వారికి కూడా అన్ని సౌకర్యాలు కల్పించినట్టు తెలిపారు. దీంతో మెరుగైనా ఫలితాలు సాధించినట్టు తెలిపారు. విద్య కోసం ఎంత ఖర్చు పెట్టేందుకైనా వెనకాడేది లేదన్నారు. అన్ని కళాశాలల విద్యార్థులకు, నిరుద్యోగులకు భోజనవసతి కల్పించటం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఇది ఎంతో సంతోషదాయకమని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి సహాయం కావాలన్నా కూడా కృషి చేస్తానన్నారు. విద్యార్థులు మాత్రం ర్యాంకులు సాధించాలన్నారు. తాను చేసిన సేవ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. అంతేకానీ ఓట్ల రాజకీయం కోసం కాదన్నారు. ఈ సమావేశంలో పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శాంతికుమార్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సంఘం జిల్లా కన్వీనర్ మేడి చరణ్‌దాస్‌తో పాటు పూర్ణ చందర్‌రావు, తిరుపతయ్య, లింగయ్య, పాటు బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవీ.. ఇవీ..

'క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించాలి'



క్రీడలను ప్రారంభిస్తున్న డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు

ఆదిలాబాద్‌టౌన్, జనవరి4: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలకు చెందిన అథ్లెటిక్స్ క్రీడలను డీవైఎస్‌వో గురువారం ప్రారంభించారు. అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే రన్నింగ్, హైజంప్, షార్ట్‌పుట్ పోటీలకు 400 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పోటీల ప్రారంభానికి డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నిర్వహించే అథ్లెటిక్స్ ఎంపిక పోటీల్లో బాల బాలికలు రాణించి ఈనెల6న హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావాలని సూచించారు. బాలబాలికల్లోని క్రీడల పట్ల ఉన్న ఆసక్తిని ప్రతిభను వెలికి తీసేందుకు సబ్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్ ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో ఎంపికై జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ జీ ఎఫ్ శ్రీనివాస్, పెటా సంఘం అధ్య క్షుడు పార్థసారథి, అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీలతో హడలెత్తించిన

నిర్మల్ జిల్లా కలెక్టర్

దిలావర్‌పూర్, జనవరి 4 : ఆకస్మిక తనిఖీలతో నిర్మల్ జిల్లా కలెక్టర్ ప్రశాంతి గురువారం దిలావర్‌పూర్‌లో అధికారులను హడలెత్తించారు. ఉదయం 8.30 గంటలకు దిలావర్‌పూర్‌కు చేరుకున్న కలెక్టర్ నేరుగా ప్రభుత్వాసుపత్రికి వెళ్లగా సిబ్బంది ఎవరు లేకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రిలోని వైద్యసేవలపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుండడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎంహెచ్‌వోకు ఫోన్ చేసి ఆసుపత్రి పనివేళలను అడిగి తెలుసుకున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఆసుపత్రి పక్కనే ఉన్న బీసీ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. హస్టల్‌లో వసతులపై ఆరా తీశారు. మెనూ ప్ర కారం భోజనం అందించాలని సూచించారు. అనంతరం ఎస్సీ బాలుర వసతి గృహానికి వెళ్లిన కలెక్టర్ అక్కడ సిబ్బంది ఎవరు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. హస్టల్ వార్డెన్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నట్లు తెలుసుకున్న కలెక్టర్ మిగితా సిబ్బందికి ఎక్కడ అంటూ ప్రశ్నించారు. కలెక్టర్ వచ్చిన సమాచారం తెలుసుకున్న వాచ్‌మెన్, కుక్‌లు వెంటనే పరిగెత్తుకొచ్చారు. తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారన్న సమాచారాన్ని అధికారులు ఒకరికొకరు సమాచారం చేరవేసుకుంటూ అప్రమత్తమయ్యారు. కలెక్టర్ వెంట అసిస్టెంట్ కలెక్టర్ క్రాంతిరెడ్డి ఉన్నారు.

పరిశుభ్రత మెరుగుపడేనా?

- 8న ఢిల్లీ బృందం రాక
- శివారు కాలనీల్లో పేరుకపోయిన పారిశుధ్యం, డ్రైనేజీ
- కరువైన అవగాహన సదస్సులు

'ఆంధ్రజ్యోతి' ఫోకస్



ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాలయం

ఆదిలాబాద్‌టౌన్, జనవరి 4: గ్రేడ్ -1 మున్సిపాలిటీగా, అమృత్‌సిటీగా గుర్తింపు పొందిన ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డుల పరిసరాల పరిశుభ్రతలో ఏమాత్రం మార్పు కనిపించడం లేదు. మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని కాలనీల్లో మాత్రమే పరిశుభ్రంగా కనిపించిన 36 వార్డులలో సుమారు 20 నుంచి 25వార్డుల్లో మాత్రం ప్రజలను అపరిశుభ్రత వాతావరణం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుంది. గడిచిన మూడున్నరేళ్ల కాలంలో 36 వార్డులలో అభివృద్ధి పనులు చేపట్టినప్పటికీ అవి అంతంత మాత్రంగానే ఉన్నాయి. దీంతో పూడుకపోయిన డ్రైనేజీ, ఆరుబయట ఇళ్ల మధ్యనే చెత్తా చెదారం, చెత్త కుప్పలు ప్రజలను రోగాల బారిన పడేస్తున్నాయి.

8న ఆదిలాబాద్‌కు ఢిల్లీ బృందం..

గత యేడాది అమృత్‌సిటీగా ఎంపికై అప్పటి ప్రత్యేక బృందం పర్యటనలో 295వ ర్యాంకును సాధించిన మున్సిపాలిటీని మరోమారు ఓడీఎఫ్, పరిశుభ్రత దృష్ట్యా కొత్తగా ఆదిలాబాద్‌కు రానున్న ఢిల్లీ బృందం 'స్వచ్ఛ సర్వేక్షం' పథకంలో భాగంగా ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిసరాలను పరిశీలించనున్నారు. గతంలో అమృత్‌సిటీ కింద ఎంపికైన ఆదిలాబాద్ అభివృద్ధి నుంచి కేంద్రం నుంచి భారీగానే నిధులు వచ్చాయి. కానీ ఈ నిధులు విడుతల వారిగా రావడంతో ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డులలో మాత్రం పేరుకు పోయిన సమస్యలు, పరిస్థితులు మారలేదని చెప్పవచ్చు. రోజు వారిగా పారిశుధ్య కార్మికులు వార్డులను పరిశుభ్రం చేస్తున్న కొన్ని కాలనీల్లో మాత్రం చెత్తా ఇళ్ల మధ్యనే దర్శనమిస్తోంది. ఈ సారి కూడా ఢిల్లీ బృందం పర్యవేక్షణలో ర్యాంకులు (మార్కులు) మెరుగు పర్చుకుంటేనే కేంద్రం నుంచి మరిన్ని నిధులు వస్తాయనే ఆశతో మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎదురు చూస్తున్నారు. కాని జిల్లా కేంద్రంలోని మున్సిపల్ 36 వార్డులలో అందుకు పరిస్థితులు భిన్నంగా కనిపిస్తున్నాయని చెప్పవచ్చు.ముఖ్యంగా పారిశుధ్యం, ఓడీఎఫ్‌పై పరిశీలనకు వస్తున్న ఢిల్లీ బృందానికి ఆయా కాలనీల్లో ఆరుబయటే బహిర్భూమి చేసిన పరిస్థితులు కళ్లకు కనిపించే విధంగా ఉన్నాయి. ఇళ్ల మధ్యనే అపరిశుభ్రత వాతావరణం, ప్రజలు అవగాహన లేక బహిర్భూమికి ఆరుబయటకే వెళ్లడంతో కంపు మధ్యనే కాలనీ ప్రజలు నివసిస్తున్నారని తెలుస్తోంది.

శివారు కాలనీల్లో పేరుకుపోయిన పారిశుధ్యం, డ్రైనేజీ..

గ్రేడ్-1 మున్సిపాలిటీ అయిన ఆదిలాబాద్ మున్సిపాలిటీలో లక్ష 20వేల జనాభా ఉంది. 1లక్ష 20వేల జనాభాలో సగం జనాభా అపరిశుభ్రత వాతావరణం మధ్యనే జీవనం కొనసాగించాల్సి వస్తుంది. ఉన్నత వర్గాలైన, నిరుపేద వర్గాల ప్రజలైన వారు ఉండే కాలనీల్లో అంతర్గతంగా రోడ్లు గుంతలుగా మారగా డ్రైనేజి మాత్రం ఇరుకుగా ఉండి కాలనీ ప్రజలకు కంప్పు వెదజల్లి అనారోగ్యం బారిన పడుతున్నారు. ఢిల్లీ బృందం రానున్న సందర్భంలో ఈ పరిస్థితులు దర్శనమిస్తే తమకు ర్యాంకు మెరుగుపడక పోగా వచ్చే నిధులు రాకుండా పోతాయని ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆలోచిస్తున్నారు. దీంతో పట్టణ పరిశుభ్రత పై దృష్టి సారించారు.

కరువైన అవగాహన సదస్సులు

ప్రత్యేకంగా ఆదిలాబాద్‌కు రానున్న ఢిల్లీ బృందం, ఓడీఎఫ్, పారిశుధ్యంపై దృష్టి సారించనుంది. కానీ మున్సిపాలిటీ పరిధిలో మాత్రం పరిస్థితులు బృందానికి వ్యతిరేకం గానే కనిపించే విధంగా ఉన్నాయి. గ్రేడ్ 1 మున్సిపాలిటీ అయినప్పటికీ ప్రజల్లో అవగాహన లేక, అవగాహన కల్పించే వారు లేకపోవడంతో ప్రజలు వారి ఇళ్ల మధ్యనే ఎక్కడ పడితే అక్కడ చెత్త పడేయడంతో రోడ్లపై అపరిశుభ్రత వాతావరణం దర్శనమిస్తోంది. ఇందుకు ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉన్నప్పటికీ ఐకేపీ సిబ్బంది కేవలం అంతంత మాత్రంగానే అవగాహన కల్పిస్తున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ బృందం రానున్న సందర్భంలో తూతూ మంత్రంగా ఐకేపీ సిబ్బంది, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు, ఓడీఎఫ్, అపరిశుభ్రత వాతావరణం పై అవగాహన కల్పిస్తూ వాటి వల్ల జరిగే అనర్థాలను వివరిస్తున్నారు.

ఆరు బయటే బహిర్భూమికి వెళ్తున్న ప్రజలు..

మున్సిపల్ పరిధిలోని 36 వార్డులలోని లక్ష 20వేల జనాభా ఉంది. ఇందులో ఇప్పటికే మున్సిపల్ పరిధిలో కొంత అవగాహన కల్పిస్తూ 4500మరుగుదొడ్లను పూర్తి చేశారు. కాని ఇంకా లక్ష్యం మేరకు ఓడీఎఫ్ పూర్తి కాలేదని తెలుస్తోంది. ఇందుకు పలు శివారు కాలనీలలోని ప్రజలు వారికి అవగాహన కల్పించే వారు లేక ఆరుబయటే బహిర్భూమికి వెళ్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. మరికొంత మంది మరుగుదొడ్డి నిర్మించుకునే స్థోమత లేక బహిర్భూమికి ఆరు బయటకే వెళ్లాల్లి వస్తుందని చెప్పుకుంటున్నారు. ప్రస్తుతం ఇదే విషయంలో మార్నింగ్ వాక్ చేపట్టిన మున్సిపల్ చైరపర్సన్, అధికారులు ఢిల్లీ బృందం పర్యటనను దృష్టిలో ఉంచుకొని ఆరు బయట బహిర్భూమికి వెళ్లకూడదనే వివిధ కాలనీలోని ప్రజలకు వివరిస్తున్నారు. కానీ మాత్రం ఎటు వంటి మార్పు కనిపించడం లేదు.

తేట తెల్లమవుతున్న అధికారులు, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం

మున్సిపల్ పూర్తి స్థాయిలో అభివృద్ధి జరుగుతుందని ప్రజా ప్రతినిధులు, అధికారులు ఒక పక్క చెప్పుకుంటునప్పటికీ ప్రజలు మాత్రం అభివృద్ధి అంతంత మాత్ర మేనని పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఓడీఎఫ్ లోనైనా, పరిసరాల పరిశుభ్రతలో, చెత్త తొలగింపులో ఆయా కాలనీల్లో పర్యటిస్తే తెలుస్తోంది. ఇందులో కొన్ని కాలనీల్లో రోజుల తరబడి చెత్తా పేరుకుపోవడం, బహిర్భూమికి బయటకు వెళ్లడం చూస్తుంటే ఇందులో ప్రజా ప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.

ర్యాంకు మెరుగు పడి నిధులు వస్తాయనే ఎదురు చూస్తున్నాం..



గ్రేడ్-1 మున్సిపాలిటీ అయిన ఆదిలాబాద్ ఇప్పటికి అమృత్‌సిటీగా ఎంపికైంది. గతంలో ప్రత్యేక బృందం వచ్చి చేసిన పరిశీలనలో 295 ర్యాంకును సాధించాం. ప్రస్తుత పరిస్థితులు పట్టణంలో గత పరి స్థితుల కంటే మెరుగ్గానే కనిపిస్తున్నాయి. అందుకు ఢిల్లీ బృందం చేసిన పరిశీలనతో ర్యాంకు మెరుగు పడి అభివృద్ధికి మరిన్ని నిధులు వస్తాయనే అనుకుంటు న్నాం.

– రంగినేని మనిషా, మున్సిపల్ చైర్‌పర్సన్, ఆదిలాబాద్

స్వచ్ఛ సర్వేక్షణ్ షురూ!

- భైంసాకు వచ్చిన కేంద్ర ప్రత్యేక బృందం
- నేడు క్షేత్రస్థాయిలో పర్యటనలు

భైంసా,జనవరి 4: దేశ వ్యాప్తంగా కొనసాగుతున్న స్వచ్ఛత ఉద్యమంలో భాగంగా మున్సిపల్ కేంద్రాల్లో పరిశుభ్రత అంశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి మార్కులు, ర్యాంక్‌లు కేటాయించే ప్రక్రియ స్వచ్ఛ సర్వేక్షణ్ -2018 కార్యక్రమానికి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ గురువారం భైంసా మున్సిపల్ కేంద్రంలో ప్రారంభించింది. ఉదయం వేళలో కేంద్ర ప్రభుత్వం కేటాయించిన ప్రత్యేక బృందం భైంసాలో పర్యటించి పరిశీలనలను చేపట్టింది. రెండు రోజుల పాటు కొనసాగే పరిశీలనలు, తనిఖీల్లో భాగంగా తొలి రోజున కార్యాలయంలో శుభ్రత, పరిశుభ్రత తదితర అంశాలకు సంబంధించి మున్సిపల్ కార్యాలయపు అధికారులు తయారు చేసిన 43 అంశాలకు సంబంధించిన రికార్డుల పరిశీలన జరిగింది. శుక్రవారం పట్టణ పరిధిలో క్షేత్ర స్థాయిలో విస్తృత పర్యటనలు నిర్వహించి 43 అంశాల పర్యవేక్షణ, తనిఖీలు జరుపనున్నారు. తదనంతరం మార్కుల కేటాయించే ప్రక్రియ జరుగనుంది. గురువారం పర్యవేక్షణ బృందం ప్రతినిధి ప్రవీణ్ కుమార్ ఉదయం వేళ నుంచి సాయంత్రం వరకు మున్సిపల్ కార్యాలయంలో అధికారులు అందచేసిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ వాటిని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యాలయానికి నెట్ విధానం ద్వారా అప్‌లోడ్ చేసే చర్యలను చేపట్టారు. ప్రతి అంశంలో పొందుపరిచిన వివరాలల్లో నెలకొన్న సందేహాలను పూర్తి స్థాయిలో నివృత్తి చేసుకుంటూ పరిశీలన ప్రక్రియ నిర్వహించారు.

నేడు క్షేత్ర స్థాయిలో పరిశీలనలు

కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ స్వచ్ఛ సర్వేక్షణ్ -2018 పరిశీలన బృందం శుక్రవారం పట్టణ పరిధిలో క్షేత్ర స్థాయిలో పర్యటనలను చేపట్టనుంది. మున్సిపల్ అధికారులు అందచేసిన రికార్డుల్లోని అంశాలను క్షేత్ర స్థాయిలో పర్య టించి తనిఖీలు చేపట్టనున్నారు. ప్రధానంగా ఇంటింటి చెత్త సేకరణ, బహిరంగ మల మూత్ర విసర్జన రహిత విషయం, మరుగుదొడ్ల వినియోగం, మురికి వాడలు, రహదారుల పరిశుభ్రత, తడి,పొడి చెత్తను వేరుచేయడం, ఆసుపత్రులు, బస్టాండ్, హోటళ్లు చేప డుతున్న పారిశుధ్య నిర్వాహణ వ్యవస్థను పరిశీలించనున్నారు. వీటి పరిశీలన ఆధారంగా పర్యవేక్షణ బృందం మార్కులు కేటాయిం చనుంది.



రికార్డులను పరిశీలిస్తున్న సర్వేక్షణ్ బృందం

సమన్వయంతో వ్యవహరించిన మున్సిపల్ అధికార,పాలక వర్గాలు

గత రెండున్నర నెలలుగా స్వచ్ఛ సర్వేక్షణ్ -2018 ఆశించిన మార్కులు సాధించి దేశ వ్యాప్త ర్యాంక్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించేం దుకు మున్సిపల్ అధికార, పాలక వర్గాలు సమన్వయంతో ప్రణాళికబద్ధంగా వ్యవహరించాయి. ప్రధానంగా పారిశుధ్యం, రోడ్ల నిర్వాహణ వ్యవస్థ తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేక రించే చర్యల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కాలనీల వారీగా సమావేశాలు, అవగాహన సదస్సులు నిర్వహించి పట్టణవాసులకు స్వచ్ఛ సర్వేక్షణ్ -2018 పూర్తి స్థాయి అవగాహన కల్పించి చైతన్యపరిచారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల విద్యార్థులకు స్వచ్ఛత విషయాలపై వివిధ రకాల పోటీలను నిర్వహించారు. పొదుపు సంఘాల సభ్యులకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించి వారి ద్వారా కాలనీల వారీగా చైతన్య సదస్సులు నిర్వహింప చేశారు. అన్ని రకాల వ్యాపారులను జాగృతపరచారు. రెండున్నర నెలలుగా మున్సిపల్ అధికార, పాలక వర్గాలు సమష్టి కృషితో పట్టణవాసులందరూ శుభ్రత, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతను ఇచ్చేలా జాగృత పరిచారు. మున్సిపాలిటిలోని అన్ని విభాగాలకు చెందిన అధికారులు, పాలక వ ర్గం సభ్యులు ప్రతిష్ఠాత్మకంగా వ్యవహరించి స్వచ్ఛ సర్వేక్షణ్ -2018 ఉత్తమ ర్యాంక్ సాధించేందుకు ముమ్మరంగా చర్యలు చేపట్టారు.

మార్కుల కేటాయింపు ఇలా..

స్వచ్ఛ సర్వేక్షణ్ -2018 కోసం గాను కేంద్ర ప్రభుత్వం మొత్తం 4,000 మార్కులను కేటాయించింది. ఇందులో ఇంటింటా చెత్త సేకరణ, బహిరంగ మల మూత్ర విసర్జన రహిత పట్టణ ప్రకటన, రోడ్ల పరిశుభ్రత, తడి, పొడి చెత్తను వేరుచేయడం అంశాలకు 1,400 మార్కులు, మురికి వాడలు, బస్టాం డ్లు, హోటళ్లు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, వాణిజ్య సముదాయాల్లో పారిశుధ్య నిర్వహణకు 1,200 మార్కులు, పట్టణ ప్రజల అభిప్రాయాలకు 1,400 మార్కులను కేటాయించారు.

అవీ ఇవీ..

అంధులు ఆత్మ స్థైర్యంతో ముందుకు సాగాలి

» జిల్లా జాయింట్ కలెక్టర్ కృష్ణారెడ్డి

» ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు



అంధ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న జేసీ కృష్ణారెడ్డి

ఆదిలాబాద్‌టౌన్, జనవరి4: తమలో అంగవైకల్యం ఉందని వెనుకడుగు వేయకుండా అందులు ఆత్మ స్థైర్యంతో ముందుకు సాగాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మహిళ శిశు సంక్షేమ, వయోవృద్ధుల, వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ సమావేశ మందిరంలో లూయిస్ బ్రెయిలీ 209వజయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంధ విద్యార్థులతో జిల్లా జాయింట్ కలెక్టర్ కృష్ణారెడ్డి కేక్ కట్ చేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు. అంతకు ముందు అంధుల లిపి నిర్మాత లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అంగవైకల్యం అనేది శరీరానికే తప్పా మనస్సుకు కాదని, అంధులు తమలోని ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం అంధులను ఆదుకుంటుందని, ఉద్యోగాల్లో అంధులకు కూడా అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. ఎలాంటి సమస్యలున్న ప్రభుత్వం పరిష్కరిస్తుందని అంతేకాకుండా రుణమేళ నిర్వహించి అర్హులైన వారందరికి రుణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. తమ పరిధిలో ఏ సమస్యలున్న తనను నేరుగా సంప్రదించవచ్చని పేర్కొన్నారు. దీనిలో భాగంగా పలువురు అంధ ఉపాధ్యాయులను జేసీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈకార్యక్రమంలో డీడబ్ల్యువో డా.కె.మిల్క, కలెక్టరేట్ ఏవో సంజయ్, అంధ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఆదివాసీ విశ్రాంత ఉద్యోగులు

ఆదిలాబాద్‌క్రైం, జనవరి 4: ఆదివాసీ పర్ధాన్ విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ దివ్యను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలను జిల్లా కలెక్టర్‌కు వివరించారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఆదివాసీల అభివృద్ధికి పాటు పడాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కోవ మనోహర్, ప్రధాన కార్యదర్శి తోడసం శాంతారావ్, కోశాధికారి మేస్రం సత్య నారాయణ, సలహాదారులు పాండురంగ్, సిడాం భీంరావ్ తదితరులున్నారు.

ఇంకెన్నాళ్లు?

» జిల్లా రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడి ఎంపికపై జాప్యం

» ఏకగ్రీవంగా తీర్మానించినా.. దక్కని ఫలితం

» అంతంత మాత్రంగానే కమిటీలు



రైతు సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జోగు రామన్న (ఫైల్)

ఆదిలాబాద్, జనవరి4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాల్లో రైతుల భాగస్వామ్యాన్ని పెంచుతూ వ్యవసాయాన్ని మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత 4 నెలల క్రితం రైతు సమన్వయ సమితిలను తెరపైకి తెచ్చింది. ఇందులో భాగంగానే గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రైతు కమిటీలను ఏర్పాటు చేసింది. ఇప్పటికే గ్రామ, మండల కమిటీలను పూర్తి చేసిన అధికారులు అవగాహన సదస్సులను కూడా నిర్వహించారు. ఇందులో రైతు సమన్వయ సమితుల ప్రాధన్యతను, రైతుల భాగస్వామ్య ప్రాముఖ్యతను వివరించారు. దీంతో రైతులు తమకేదో మేలు జరుగుతుందన్న భావనతో అప్పట్లో ఉత్సాహంగానే పాల్గొన్నారు. ఆ తర్వాత అధికార పార్టీ రైతు కమిటీలంటూ వివిధ రకాల విమర్శలు రావడంతో ప్రభుత్వం పునరాలోచనలో పడింది. కొందరైతే ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ ఏకంగా హైకోర్టును కూడా ఆశ్రయించారు. పార్టీలకతీతంగా రైతులందరిని సమానంగా చూడాలన్న వాదనలు కూడా వినబడ్డాయి. ఇలాంటి పరిస్థితుల్లోనే ప్రభుత్వం కొంత వెనుకడుగు వేయాల్సి వచ్చిందంటున్నారు. జిల్లాలోని 18 మండలాల పరిధిలో 509 రెవెన్యూ గ్రామాలకు 502 రైతు సమన్వయ కమిటీలను ఎన్నుకున్నారు. మిగితా 7 గ్రామ కమిటీల ఎంపిక వివిధ కారణాలతో వాయిదా పడింది. మొత్తం జిల్లా వ్యాప్తంగా 7498 మంది రైతులను సమన్వయ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఎంపికైన వారందరికి సరైన ప్రాధాన్యతను కల్పిస్తామని సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి కేసీఆరే ప్రకటించడంతో రైతుల్లో ఎన్నో ఆశలు రేకెత్తించాయి. ఆపై ప్రభుత్వం రైతు సమన్వయ కమిటీల ఊసే ఎత్తక పోవడంతో అధికార పార్టీ నేతలతో పాటు అన్నదాతలకు ఎదురు చూపులు తప్పడం లేదు.

జిల్లా అధ్యక్షుడి ఎంపిక పై తీవ్ర జాప్యం..

అనుకున్నట్లుగానే గ్రామ, మండల కమిటీల ఎంపికను పూర్తి చేసిన అధికారులు జిల్లా సమన్వయ కమిటీ అధ్యక్షుని ఎంపికపై జాప్యం చేయడం చర్చనీయాంశంగా మారుతోంది. జిల్లా నేతలంతా కలిసి పార్టీలో సీనియర్ నేతగా గుర్తింపు పొందిన అడ్డిభోజారెడ్డి పేరును ఏకగ్రీవంగా ప్రతిపాదించి ప్రభుత్వానికి పంపించారు. మొదటి నుంచి పార్టీలో చురుకుగా పని చేస్తూ రెడ్డి వర్గంలో మంచి పలుకుబడి ఉండడంతో పాటు మంత్రి జోగురామన్న అత్యంత సన్నిహితుడిగా ముద్ర పడ్డ భోజారెడ్డి ఎన్నిక దాదాపుగా ఖరారైనట్లుగానే అధికార పార్టీ వర్గాల్లో ధీమా కనిపించింది. కానీ ఎలాంటి వర్గ విబేధాలు లేకుండా ఆయన పేరును ఖరారు చేసిన ప్రభుత్వం ఆలస్యం చేయడంపై అధికార పార్టీ నేతలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఆగమేఘాల మీద వ్యవసాయ అధికారులు కమిటీల ఎంపికను పూర్తి చేసిన ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం పై అనుమానాలు తలెత్తుతున్నాయి. రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లా సమ న్వయ కమిటీ అధ్యక్షుని ఎంపికను వెంటనే చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

అంతంత మాత్రంగానే కమిటీలు..

ప్రభుత్వ ఆదేశాలతో వ్యవసాయ అధికా రులు గ్రామ, మండల స్థాయి కమిటీలను ఎంపిక చేసిన ఇప్పటి వరకు వారి విధులు, బాధ్యతలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడంతో అయోమయ పరిస్థితులు నెలకొంటున్నాయి. కేవలం కమిటీల ఎంపిక కాగితాలకే పరిమితం కావడంతో ఎంపికైన కమిటీలన్ని మరుగున పడిపోయే ప్రమాదం ఉందంటున్నారు. పంటల సాగు, ప్రభుత్వ పథకాలపై సమన్వయ సమితిల సభ్యులకు సమాచారం ఇచ్చిన స్పందించడం లేదని అధికారులే చెప్పడం గమనార్హం. కేవలం అధికార పార్టీకి సంబంధించిన వారికే రైతు కమిటీల్లో చోటు దక్కిందని మిగితా రైతులు అధికారులకు సహకరించడం లేదంటున్నారు. గ్రామాల్లో రైతుల మధ్య వర్గ విబేధాలు పెరిగిపోయి ఘర్షణలకు తావిస్తోన్నట్లు తెలుస్తుంది. వ్యవసాయంపై ఎలాంటి అనుభవం లేకున్నా రైతు కమిటీలలో చోటు దక్కడం పై మిగితా రైతులు అసంతృప్తికి గురవుతు న్నారు. ప్రభుత్వం రైతులను ఊరించి ఉసురు మనిపిస్తుందని రైతులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

ఆదివాసీ ఉద్యమానికి ఏ పార్టీతో సంబంధాలు లేవు

» తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూరావ్

బోథ్, జనవరి 4: తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీల హక్కుల కోసం జరుగుతున్న ఉద్యమంలో ఏ పార్టీకి సంబంధం లేదని ఆదివాసీ హక్కుల పోరాట సమతి(తుడుందెబ్బ) రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూరావ్ పేర్కొన్నారు. గురువారం ఆయన హైదరాబాద్ నుంచి ఫోన్‌లో 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం చేస్తున్న పోరాటాన్ని అధికార పార్టీ నాయకులు కొంత మంది కాంగ్రెస్ పార్టీ ఉద్యమమని, మాజీ మావోయిస్టుల ఉద్యమం అంటూ తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నారన్నారు. వాస్తవానికి తుడుందెబ్బ ఉద్యమం దశాబ్ధాల కాలంగా జరుగుతుందనే వాస్తవాన్ని పాలకులు గమనించకపోవడం శోచనీయమన్నారు. ఒకప్పుడు గ్రామాలకే పరిమితమైన ఆదివాసీ ఉద్యమం క్రమక్రమంగా రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించి ఉధృతం కావడంతో ఆదివాసీ ఉద్యమంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. శాంతియుతంగా ఆదివాసీలు తమ హక్కుల కోసం పోరాడుతారని, తాము అనుకున్న లక్ష్యం సాధించే వరకు పోరాటాలు చేస్తునే ఉంటామన్నారు. ఆదివాసీ ఉద్యమంలో హింసకు తావివ్వబోమని, హింసకు పాల్పడితే ఉద్యమం తప్పు తోవ పడుతుందనే విషయం ఆదివాసీలకు తెలుసునని తెలిపారు. కొన్ని చోట్ల ఉద్యమంలో అల్లర్లు జరిగిన మాట వాస్తవమేనని, అయితే భవిష్యత్‌లో ఎలాంటి హింసకు తావు లేకుండా శాంతియుతం వాతావరణంలో ఉద్యమాలను కొనసాగించాలని నిర్ణయించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గురువారం రోజున ఆదివాసీలు తహసీల్దార్ కార్యాలయాల ఎదుట శాంతియుత ధర్నా కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయిస్తే ప్రభుత్వం ముందస్తుగా అరెస్టులకు పాల్పడిందన్నారు. అణచివేతలకు పాల్పడితే ఉద్యమం మరింత ఉధృతమవుతుందే తప్ప వెనక్కి తగ్గదని పేర్కొన్నారు. అయితే ఆదివాసీ ఉద్యమంలో పాల్గొంటున్న ఆత్రం సక్కుతో పాటు తాను మాజీ ఎమ్మెల్యేలమని, రాజకీయ నాయకులకు రాజకీయ పార్టీలతో సంబంధాలు ఉన్నంత మాత్రన పార్టీ ఉద్యమంగా అధికార పార్టీ నేతలు పేర్కొనడాన్ని తప్పు పట్టారు. భవిష్యత్‌లో శాంతియుత ఉద్యమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.

జిల్లా బంద్ విజయవంతం


ఆదిలాబాద్‌టౌన్, జనవరి4: మహారాష్ట్రలోని బీమాకోరేగావ్‌లో జరిగిన ఘటనతో దళితుల పరిస్థితి ప్రశ్నార్ధకంగా మారిందని ఆగ్రహించిన జిల్లా దళిత సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ గురువారం విజయవంతమైంది. ఒక రోజు ముందుగానే బంద్‌కు పిలుపునివ్వడంతో ప్రజల్లో, వ్యాపారస్థులు ముందస్తుగా బంద్‌కు సహకరించారు. అటు ఉదయం దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్‌వాదులు, అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ సభ్యులు మోటార్ సైకిళ్లపై దమ్మచక్ర పతాకంతో ర్యాలీ నిర్వహించారు. బంద్‌తో అంబేద్కర్‌చౌక్‌లోని దుకాణ సముదాయాలు తెరుచుకోక పోగా వ్యాపారస్థులు దుకాణాల వద్దే పడిగాపులు కాశారు. అటు విద్యా సంస్థలు మూసి వేయించిన నాయకులు జిల్లా కేంద్రంలోని హోటళ్లను, చిన్న చిన్న సముదాయాలను సైతం మూసి వేయాలని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజ్ఞకుమార్, రాజు, గైక్వాడ్, కమలాబాయి, నర్సింగ్, దీపక్, వాఘ్మారే శైలేందర్, పతిహార



బంద్ సందర్భంగా మూసి ఉంచిన దుకాణాలు

ప్రభాకర్, గంగాధర్, మస్కేవిజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాలింగార్చన కార్యక్రమం



ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

ఆదిలాబాద్‌టౌన్, జనవరి4: శ్రీసత్యసాయి బాబా వారి దివ్యాశీస్సులతో 370వ కార్యక్రమాన్ని పురస్కరించుకొని శ్రీ సనాతన భాగవత భక్త సమాజం వారి ఆధ్వర్యంలో స్థానిక కైలాస్‌నగర్‌లోని పుట్టపర్తి సాయిబాబా ఆలయం వద్ద మహా లింగార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు దంపతులు హోమ కార్యక్రమంలో పాల్గొని వేద పారాయాణం, తరంగములు, త్యాగరాజ కీర్తనలు, సుందరకాండ పారాయణంవంటివి ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ భక్తులు సత్యసాయి సేవ సంస్థ జిల్లా అధ్యక్షుడు సాయి రాం రెడ్డి, కన్వీనర్ విలాస్ తదితరులున్నారు.

అట్టహాసంగా ప్రారంభమైన రాష్ట్ర స్థాయి వెటరన్ అథ్లెటిక్స్ పోటీలు



మాట్లాడుతున్న విప్ నల్లాల ఓదెలు

రామకృష్ణాపూర్, జనవరి 4: రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అసోసియేషన్ అద్వర్యంలో పట్టణంలోని సింగరేణి ఠాగూర్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వెటరన్ పోటీలు గురువారం అట్టహసంగా ప్రారంభమైయ్యాయి. రాష్ట్ర నలుమూల నుంచి దాదాపు 600లకు పైగా క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొన్నారు. 100మీటర్లు, 200మీటర్లు, 400మీటర్లు, 800మీటర్లు పరుగు పందేం, షార్టుపుట్, డిస్కస్ త్రో, జావేలీన్ తదితర 27 అంశాలతో నిర్వహకులు పోటీలను నిర్వహించారు. పోటీలను ప్రభుత్వ విఫ్ నల్లాల ఓదెలు, డిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి వేణుగోపాల చారీ, ఎమ్మెల్సీ పురాణం సతీష్, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ క్రీడాకారులుగా ప్రతి ఒక్కరు వారి వారి ప్రతిభను ప్రదర్శించడం కోసం నిరంతరం శ్రమిస్తున్నప్పటికి మలి వయస్సులో పోటీల్లో పాల్గొనడం గోప్పవిషయమన్నారు. అనంతరం ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి వేణుగోపాల చారీ మాట్లాడుతూ క్రీడలతో ప్రతీ ఒక్కరిలో ఐకమత్యం పెరుగుతుందన్నారు. క్రీడా స్ఫూర్తికి వయస్సుతో సంబంధం ఉండదని ఎమ్మెల్సీ పురాణం సతీష్ అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. కార్యక్రమంలో వెటరన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మంచిర్యాల, బెల్లంపల్లి ఎసీపీలు గౌస్‌బాబా, బాలు జాదవ్, డిఎస్పీ (సీఐడీ) రవికుమార్, జడ్పీటీసీ కంబగోని సుదర్శన్ గౌడ్, సర్పంచ్ జాడీ శ్రీనివాస్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య, మందమర్రి సీఐ రాంచెందర్ రావు, క్రీడా సంఘాల బాధ్యులు రఘునాథ్ రెడ్డి, కట్ట ఈశ్వర చారీ, శ్రీనివాస్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు